TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.

TANA

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Our Youth are Our Heritage

Est. 1977

# తానా తరంగాలు

## యువతరంతో అనంతమైన 'తానా'

## 2013-15

**SPECIAL REPORT ON TANA ACTIVITIES 2013-2015**




2013లో తానా అధ్యక్షునిగా ప్రసాద్ తోటకూర నుంచి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తన టీంను పరిచయం చేస్తూ మాట్లాడుతున్న మోహన్ నన్నపనేని

# తానా తరంగాలు

## యువతరంతో అనంతమైన 'తానా'

**2013-15**

**Telugu Association of North America (TANA)**
July 2015
www.tana.org

# అనంతమైన 'తానా'



అమెరికాలోని అతి పెద్ద తెలుగు సంఘమైన ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కమ్యూనిటీకి ఎన్నో సేవలను అందిస్తోంది. అటు అమెరికాలోని తెలుగువాళ్ళకు, ఇటు మాతృరాష్ట్రంలో ఉన్న తెలుగువాళ్ళకు ఎంతో సహాయం చేస్తోంది. ఓవైపు చేయూతను అందిస్తూనే మరోవైపు మన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడటానికి ఎల్లవేళలా కృషి చేస్తోంది. తెలుగు భాషను పరిరక్షించడంలో కూడా ముందుంటోంది. ప్రతి రెండేళ్ళకోమారు తానా మహాసభలను నిర్వహించడం ద్వారా అమెరికాలోని తెలుగు కమ్యూనిటీకి నేటితరానికి తెలుగు భాష, సంస్కృతీ, సాంప్రదాయాలను తెలియజేసేలా కార్యక్రమాలను రూపొందిస్తోంది. ప్రపంచం నలుమూలలా ఉన్న తెలుగు సంఘాలకు మాతృకగా 'తానా' నిలిచింది. మాతృరాష్ట్రాలలో 'చైతన్యస్రవంతి' పేరుతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. కవులను, కళాకారులను సత్కరించి వారిని ప్రోత్సహిస్తోంది.

అమెరికాలోని తెలుగు సంఘాల వార్తలను, కార్యక్రమాలను అందిస్తున్న 'తెలుగు టైమ్స్'కు తానాతో ఎంతో అనుబంధం ఉంది. తానా కార్యక్రమాలను, తానా మహాసభలను ఎన్నింటినో తెలుగు టైమ్స్ ఎడిటర్‌గా ప్రత్యక్షంగా చూసిన నాకు తానాతో కలిసి పనిచేసే అదృష్టం కూడా ఎన్నోసార్లు లభించింది. తానాతో మమేకమైన నాకు ఇప్పుడు మోహన్ నన్నపనేని హయాంలో తానా చేసిన కార్యక్రమాలను, సేవలను ఇతర విశేషాలను పుస్తకరూపంలో తానా సభ్యులకు, ప్రపంచంలోని తెలుగువాళ్ళకు అందించే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ అవకాశాన్ని నాకు కలిగించిన తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేనిగారికి నా కృతజ్ఞతలు.

తానా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. సాధ్యమైనంతవరకు ఎక్కువ సమాచారాన్ని సేకరించి ఈ పుస్తకంలో అందించడానికి ప్రయత్నించాము. ఒకటో రెండో మిస్సయినా అన్యధా భావించవద్దు. ఈ పుస్తకాన్ని తయారు చేయడంలో, సమాచారాన్ని సేకరించడంలో నాకు మొదటి నుంచి సహకరించిన నా సహచరుడు, తెలుగు టైమ్స్ న్యూస్ ఎడిటర్ టి. గోవిందరాజన్‌కు నా ధన్యవాదములు. పుస్తకాన్ని తయారు చేయడంలో సహకరించిన డిజైనర్ సయ్యద్ జాకీర్ హుస్సేన్‌కు కూడా ధన్యవాదములు.

**చెన్నూరి వెంకట సుబ్బారావు**
**ఎడిటర్, తెలుగు టైమ్స్**

---


Editor : Chennuri Venkata Subba Row
subbarow.chennuri@gmail.com

Associate Editor : T. Govinda Rajan

Designer: Syed Zakir Hussain

మోహన్ నన్నపనేని
ప్రెసిడెంట్ – తానా
2013 – 15

# చిన్న మాట...



కాలగమనంలో రెండేళ్ళు దొర్లిపోయాయి. గతాన్ని ఓ చిరస్మరణీయమైన అనుభవంగా మార్చి వెళ్ళిపోయింది. గతాన్ని తలచుకున్నప్పుడు ఎన్నో మధురస్మృతులు మదిలో మెలిశాయి. వాటన్నింటిని పుస్తకరూపంలో అందరికీ అందించాలన్న తాపత్రయంతోనే ఈ పుస్తకాన్ని మీ ముందుకు తీసుకురావడం జరిగింది. గతాన్ని పదిలంగా భద్రపరుచుకుంటూనే వాటి నుంచి వచ్చిన అనుభవం తో భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడం ఎంతో సులభం. మనలో ఎన్నో ఆలోచనలు మెదులు తుంటాయి.

మన జీవితానికి సార్థకతనేర్పరచుకోవడంలోనే మనిషి విలక్షణత ఉంటుంది. మనం మన కుటుంబం, మన వ్యాపార వ్యవహారాలతోపాటు సాటి మనుష్యులపట్ల ఒకింత ప్రేమ, మన చుట్టూ ఉన్న ప్రపంచం పట్ల కొంచెం అపేక్ష, దయ, అంతకన్నా మనకు మనిషిగా గుర్తింపునిచ్చే మన సమాజంతో మమేకం అవ్వాలని శ్రమించేవాళ్ళు పదిమంది హృదయాల్లో పదిలంగా ఉండిపోతారు. తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించగలిగామన్న మనస్సు తృప్తిని నింపుకుంటారు.

ఈ నేపథ్యంలోనే ప్రపంచంలోని తెలుగువాళ్ళంతా గర్వించే అపురూపమైన సంస్థగా పేరు పొందిన ఉత్తర అమెరికా తెలుగు సంఘానికి (తానా) నాయకత్వం వహించడం సామాన్యమైన విషయం కాదు. అంతర్జాతీయ వేదికపై తనకంటూ ఓ స్థానాన్ని సుస్థిరపరచుకున్న సంఘంగా తానా పేరు తెచ్చుకుంది. తానాకు ఇంతటిపేరు ప్రఖ్యాతులు రావడానికి ఈ సంఘానికి నాయకత్వం వహించిన ఎందరో కారణకర్తలు అవుతారు. అలాంటివారిలో నేను కూడా ఒకణ్ణని చెప్పడానికి గర్విస్తాను. నా హయాంలో తానాను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నించాను. నా హయాం తానాకు సంధికాలం లాంటిదని చెప్పవచ్చు.

ఎందుకంటే రకరకాల ఒత్తిడులతో తానా సతమతమవుతున్న తరుణంలో, తానా ప్రతిష్టను నిలబెట్టడం, ప్రగతిపథంలో నడిపించడం అనే సవాళ్ళతో నాయకత్వం చేపట్టడం జరిగింది.

నా ముందు తానాకు నాయకత్వం వహించిన వాళ్ళంతా ఓ మోస్తరు వయస్సు వచ్చినవాళ్ళే. నా హయాంలో యువకులే ఎక్కువగా తానాకు నాయకత్వం వహించారు. వారి ఆలోచనలకు కార్యరూపం ఇస్తూనే, మరోవైపు పెద్దలు చూపిన మార్గదర్శకత్వంలో నడిచి తానాకు మరింత పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నించాను. నా హయాంలో జరిగిన ముఖ్యమైన సంఘటనలు అక్షరరూపం కల్పించి పుస్తకంగా తయారు చేయాలన్న ఆలోచనను కలిగించడంతోపాటు దానికి పుస్తకరూపమిచ్చిన తెలుగు టైమ్స్ ఎడిటర్ చెన్నూరి వెంకట సుబ్బారావు, తెలుగు టైమ్స్ న్యూస్ ఎడిటర్ టి. గోవిందరాజన్‌కు నా ధన్యవాదాలు...

మీ

మోహన్...

# విషయ సూచిక


అధ్యాయం 1

చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలెన్నో... 7

అధ్యాయం 2

ఉచిత వైద్య శిబిరాలు 11

బ్యాక్‌ప్యాక్స్ 16

తానా టీమ్ స్క్వేర్ 19

హుదూద్ తుపాన్ బాధితులకు తానా ఆపన్న హస్తం 23

అధ్యాయం 3

చైతన్యస్రవంతి 24

కవులు కళాకారులకు సన్మానం 28

అధ్యాయం 4

వివిద నగరాల్లో తానా సాంస్కృతిక కార్యక్రమాలు 30

వైభవంగా భద్రాద్రి రాముని కళ్యాణాలు 39

అధ్యాయం 5

డిట్రాయిట్‌లో తానా పండుగ 43

మహాసభల ప్రచారం 46

థీమ్‌తానా 2015 49

ఆటల పోటీలు 56

దృశ్యమాలిక 57




2013లో తానా అధ్యక్షునిగా ప్రసాద్ తోటకూర నుంచి బాధ్యతలు స్వీకరించిన మోహన్ నన్నపనేని

# చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలెన్నో...

**ప్రపంచంలోని తెలుగువారంతా గర్వించదగ్గ అపురూపమైన సంస్థగా తానా నిలిచింది. 40 వసంతాలకు దగ్గర దగ్గర చరిత్ర కలిగిన ఈ తానా సంస్థను ఎందరో మహనీయులు ముందుకు నడిపించారు. తానా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన మోహన్ నన్నపనేని హయాంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. యువతకు ప్రాతినిధ్యంతోపాటు బాధ్యతలు స్వీకరించేలా మోహన్ కృషి చేశారు.**

తానా కార్యక్రమాలపట్ల జనుల అంచనాలు మోహన్ హయాంలో మరింత పెరిగాయి. మనం ఇంకా పైకెదగడానికి ముందంజ వేయాలే తప్ప ఇది చాల్లే అని తృప్తి చెందటానికో, అలసత్వానికో ఇది సమయం కాదు అన్నట్లుగా తానా ఇంతకాలం నిర్వహించిన కార్యక్రమాలతోపాటు కొత్తగా మరెన్నో కార్యక్రమాలను నిర్వహించాలని మోహన్ నాయకత్వంలోని కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఆ దిశగానే ఆయన కమిటీ పయనం సాగింది. ఉత్తేజపూర్వకమైన ఈ ప్రయాణంలో తానా కార్యవర్గం, తానా ఫౌండేషన్, తానా బోర్డు కూడా సహకారాన్ని అందించడంతో మోహన్ తానా కార్యక్రమాలు వినూత్నంగా ఉండేలా నిర్ణయాలను తీసుకున్నారు. కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా, ఆ కార్యక్రమం తమవిగా భావించి బాధ్యతతో విజయవంతం చేసేలా తానా సభ్యులు, వలంటీర్లు, దాతలను సమన్వయం చేయడంలో మోహన్ నన్నపనేని విజయం సాధించారు. ఈవిధంగా అందరితో మమేకమై కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ఆయన హయాంలో జరిగిన కార్యక్రమాలన్నీ విజయవంతమయ్యాయి.

అందంలో, చదువులో, క్రీడల్లో, రాజకీయాల్లో, విజ్ఞానంలో, వ్యాపారాల్లో, మేధస్సులో ఒకటేమిటి అన్నిరంగంలో తారాజువ్వల్లా దూసుకుపోతున్న తెలుగు యువతను తానా వేదికపైకి తీసుకువచ్చి సత్కరించే అవకాశం మోహన్ హయాంలో జరిగాయి. న్యూజెర్సిలో గత సంవత్సరం 2014లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో విజయాలు సాధించిన యువతను ఆయన తానా వేదికపైకి తీసుకువచ్చారు. తెలుగువారు అవసరమైనప్పుడు కలిసికట్టుగా, ఒకరికొకరు చేదోడువాదోడుగా నిలుస్తారనేదానికి ప్రత్యక్ష ఉదాహరణాలు ఆయన హయాంలో కూడా జరిగాయి. 2011, 2013లలో జరిగిన తానా కాన్ఫరెన్స్‌లకు ఆటా, నాటా

ప్రముఖులంతా తరలిరావడం, వారిని తానా సాదరంగా ఆహ్వానించి, గౌరవించడం తెలిసిందే.2014 సంవత్సరంలో జూలైలో ఫిలడెల్ఫియాలో జరిగిన ఆటా మహాసభలకు, అట్లాంటాలో జరిగిన నాటా వేడుకలకు మోహన్ నన్నపనేని ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు హాజరైనప్పుడు చూపించిన మర్యాదలు, చేసిన ఏర్పాట్లు తెలుగువారి ఐకమత్యానికి, స్నేహశీలతకు మరో నిదర్శనంలా కనిపించింది.

తానా ప్రతి ఏటా నిర్వహిస్తున్న కార్యక్రమాలతోపాటు కొత్తగా ఎన్నో కార్యక్రమాలను చేయాలని మోహన్ హయాంలోని కార్యవర్గం మొదట్లోనే తీర్మానించింది. కొన్ని కార్యక్రమాలను తానాయే నిర్వహించేలా, మరికొన్ని కార్యక్రమాలను ప్రాంతీయ తెలుగు సంఘాలతో కలిసి నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నారు. వివిధ నగరాల్లోని తెలుగు సంఘాలతో స్నేహబంధం బలపడేలా, వారి కార్యక్రమాలకు ఆర్థిక, హార్థిక సహాయాలు అందిస్తూనే... మరోవైపు వారు నిర్వహించిన దసరా, దీపావళి కార్యక్రమాల్లో తానా నాయకులు పాల్గొన్నారు. దానివల్ల తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను మరెంతోమందికి తెలియజేసే అవకాశం లభించింది. దసరా, దీపావళి వంటి కార్యక్రమాలతోపాటు తానా ఎప్పటినుంచో నిర్వహిస్తున్న బ్యాక్‌ప్యాక్ వంటి కార్యక్రమాలు మోహన్ హయాంలో కూడా భారీగానే జరిగాయి. దాదాపు 2,000కుపైగా స్కూల్‌బ్యాగ్‌లను తానా బ్యాక్‌ప్యాక్ కార్యక్రమం ద్వారా పిల్లలకు తానా నాయకులు అందజేశారు. థ్యేంక్స్ గీవింగ్ డేను పురస్కరించుకుని తానా నిర్వహించిన అన్నదానం ఎంతోమంది పేదల ఆకలిని తీర్చింది. మోహన్ తన హయాంలో తానాను స్థానికంగా బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా స్థానిక తెలుగు సంఘాలతో కలిసి ఆటల పోటీలను కూడా విజయవంతంగా నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇతర చోట్ల సామాజిక సేవా కార్యక్రమాల కోసం తానా ఫౌండేషన్ ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేస్తున్న సంగతి తెలిసిందే. విద్యాలయాలు, దేవాలయాల అభివృద్ధి, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇలా ఎన్నో కార్యక్రమాలతోపాటు, గ్రామాల్లో పారిశుద్ధ్యంకోసం మరుగుదొడ్ల నిర్మాణాలను కూడా ఫౌండేషన్ ద్వారా కొన్నేళ్ళ క్రితమే తానా చేపట్టింది. మోహన్ హయాంలో తానా ఫౌండేషన్ కార్యక్రమాలను మరింతగా విస్తరించడంతోపాటు, తానా ఫౌండేషన్ ద్వారా చేపట్టిన క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు విజయవంతమయ్యాయి. ఈ శిబిరాలతోపాటు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లోని గ్రామాల్లో తానా ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలను




నిర్వహించారు. మోహన్ హయాంలోనే తానా ఫౌండేషన్‌వారు 'మనవూరికోసం' అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. 2014 డిసెంబర్ 27వ తేదీన కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌లో ఈ పథకాన్ని స్పీకర్ డా. కోడెల శివప్రసాద్ లాంఛనంగా ఆవిష్కరించారు. అమెరికాలో ఉన్న తెలుగువారు తమ స్వంత ఊళ్ళను అభివృద్ధి చేసుకోవడానికి వీలుగా ఈ పథకాన్ని తానా ఫౌండేషన్ ప్రవేశపెట్టింది.

తానా ప్రతి రెండేళ్ళకోమారు నిర్వహించే మహాసభల ముందు మాతృరాష్ట్రాలలో సేవా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. చైతన్యస్రవంతి పేరుతో నిర్వహించే సేవా, సాంస్కృతిక కార్యక్రమాలలో తెలుగు భాషకు సేవ చేసినవారిని సత్కరించడం, అంతరించిపోతున్న మన జానపద కళలను వెలికి తీసి ప్రదర్శించడం, జానపద కళాకారులను ప్రోత్సహించడం జరుగుతోంది. మోహన్ హయాంలో చైతన్యస్రవంతి కార్యక్రమాలను ఈసారి పెద్దఎత్తున నిర్వహించడంతోపాటు యువతరాన్ని ఆకర్షించే విధంగా కార్యక్రమాలను చేశారు. ఊహించిన స్థాయికంటే ఈ కార్యక్రమాలకు మంచి స్పందన చాలాచోట్ల కనిపించింది. హైదరాబాద్, నెల్లూరు, విజయవాడ, ఖమ్మం, నర్సాపురంలో జరిగిన జానపద కళా ప్రదర్శనలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

తెలుగు అక్షరానికి సొగసును తీసుకువచ్చిన చిత్ర కళాకారుడు,

దర్శకుడు బాపుతో తానాకు ఉన్న అనుబంధాన్ని దృష్టిలో పెట్టుకుని తానా ఆధ్వర్యంలో నర్సాపురంలో ఆయన నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం మోహన్ నన్నపనేని హయాంలోనే జరిగింది.

తానా మొదటి నుంచి మాతృభాష పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తూనే ఉంది. మోహన్ హయాంలో కూడా తానా ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తానా ఏర్పాటు చేసిన గిడుగు రామమూర్తి స్మారక తెలుగు భాషా పురస్కారం **2014**ను ఆచార్య రవ్వా శ్రీహరికి ఇచ్చారు.

హుదూద్ తుపాన్ బాధితుల సహాయార్థం అమెరికాలో సేకరించిన **2** కోట్ల రూపాయలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తానా నాయకుల సమక్షంలో మోహన్ నన్నపనేని స్వయంగా అందజేశారు.

మోహన్ హయాంలో తానాలో జరిగిన మరో ముఖ్య సంఘటన హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంతో కలిసి తానా మొదటిసారిగా సంగీత కోర్సులను ప్రారంభించడం. తానా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్త నిర్వహణలో సంగీత సర్టిఫికెషన్ కోర్సులను డాలస్‌లో **2014** అక్టోబర్ **19**వ తేదీన ప్రారంభించారు.

రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో అభివృద్ధి పనులకోసం తానా ఆధ్వర్యంలో ఎపి క్యాపిటల్ డెవలప్‌మెంట్ ఫండ్, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫండ్‌ను మోహన్ నన్నపనేని ఏర్పాటు చేశారు. ఎపి డెవలప్‌మెంట్ ఫండ్‌కు వచ్చే నిధులను రాష్ట్ర కొత్త రాజధాని నిర్మాణానికి ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ డెవలప్‌మెంట్ ఫండ్‌కు వచ్చే నిధులను ఆ రాష్ట్ర అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టడం జరుగుతుందని మోహన్ ప్రకటించారు.

వందలాదిమంది చిన్నారులకు సంగీతాన్ని నేర్పిస్తూ, వారిని విలువలతో కూడిన మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్న రామాచారి గారి ఆధ్వర్యంలో నడుస్తున్న హైదరాబాద్‌లోని లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీతో కలిసి **2014** మార్చిలో తానా వివిధ నగరాల్లో గాయకుడు రామాచారి, వారి శిష్యులతో కలిసి సంగీత విభావరిని నిర్వహించింది. సంగీత పాఠశాల నిర్మాణానికి **45** లక్షల రూపాయల విరాళం అందించడం, అమెరికాలోని మనవారికి తెలుగుపైన ఉన్న అభిమానానికి, ఉదారతకు నిదర్శనం.

మోహన్ హయాంలో తానా నిర్వహించిన మరో వేడుక భద్రాచల సీతారాముల కళ్యాణం. తానా ఆధ్వర్యంలో మొదటిసారిగా వివిధ నగరాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం మోహన్ హయాంలోనే జరిగింది. మోహన్ నన్నపనేనికి భద్రాచలంతో ఉన్న అనుబంధంతోపాటు భారతీయ సంప్రదాయంలో విశిష్టమైన వివాహ సంప్రదాయానికి నిదర్శనంగా నిలిచిన సీతారాముల ఆదర్శ జీవనాన్ని మరోసారి అమెరికాలోని భారతీయులకు తెలియజేసేందుకు మోహన్ తానా ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా వివిధ నగరాల్లో నిర్వహించారు.

తానా టీమ్‌స్క్వేర్... అందరినీ ఆకర్షించిన కార్యక్రమం ఇది. ఉద్యోగాలకోసం, చదువుకోసం, బతుకుదెరువుకోసం అమెరికాకు ఎంతో మంది వస్తుంటారు. దేశంకాని దేశంలో ఉంటున్న వాళ్ళకు




హుదూద్ తుపాన్ బాధితుల సహాయార్థం తానా స్వరతరంగిణి పేరుతో ప్రత్యేకంగా కార్యక్రమాలను నిర్వహించింది. బోస్టన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మోహన్ నన్నపనేని, రవి పొట్లూరి, రావు యలమంచిలి తదితరులు...




**న్యూజెర్సీలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న మిస్ యూఎస్ఏ నీనా దావులూరి, మేరీల్యాండ్ డెలిగేట్ అరుణా మిల్లర్, శుభ వేదుల తదితరులతో తానా నాయకులు... మోహన్ నన్నపనేని, జంపాల చౌదరి, నాదేళ్ల గంగాధర్, రవి పొట్లూరి, అశోక్‌బాబు కొల్లా, జె తాళ్లూరి, సుబ్బారావు కొల్లా, లక్ష్మీ దేవినేని, సతీశ్ వేమన, నరేన్ కొడాలి తదితరులు**

అనుకోని విధంగా ప్రమాదాలు జరిగితే ఎవరు ఆదుకుంటారు. ఎవరు సహాయం అందిస్తారు. ఎవరిని సంప్రదించాలి. అత్యవసర పరిస్థితుల్లో ఏమి చేయాలో తెలియక చాలామంది నిస్సహాయంగా ఎదురు చూస్తుంటారు. అలాంటి వాళ్ళకోసం తానా ఏర్పాటు చేసిందే టీమ్ స్క్వేర్.. దీనినే తానా ఎమర్జెన్సీ అసిస్టెన్స్ మేనెజ్‌మెంట్ బృందం అని కూడా చెబుతారు. ఇందులో వందలాదిమంది కార్యకర్తలు ఉంటారు. వీరంతా ఏదైనా అత్యవసర సాయం కావాల్సి వస్తే వీళ్ళలో ఏ ఒక్కరికి ఫోన్ చేసినా ఆ సమాచారం వందలాదిమందికి చేరవేసా&్తరు. వారు వెంటనే స్పందించడంతోపాటు కోరినవారికి వెంటనే సహాయం అందజేస్తారు. ఇలాంటి అత్యున్నతమైన టీమ్‌స్క్వేర్‌ను రూపొందించి కార్యరూపం దాల్చడంలో మోహన్ నన్నపనేని కీలకంగా వ్యవహరించడంతోపాటు దానిని విజయవంతం చేయడంలో ఎంతో శ్రమపడ్డారు. అర్థరాత్రి అయినా, ఎపుడైనా సరే, ఎవరు ఫోన్ చేసినా వారికి టీమ్‌స్క్వేర్ ద్వారా సహాయాన్ని అందించడం జరుగుతుంది. ఆత్మహత్యలు, రోడ్డు ప్రమాదాలు, ఆరోగ్య సంబంధిత వ్యవహారాలు, గృహ హింస, ఇమ్మిగ్రేషన్‌వంటి అంశాలపై వచ్చిన వినతులకు స్పందించి దాదాపు 42 కోట్ల రూపాయలను టీమ్ స్క్వేర్ ఆధ్వర్యంలో ఖర్చు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు, సేవలను మోహన్ 'తానా' ప్రయాణంలో చోటు చేసుకున్నాయి.

తానా 20వ కాన్ఫరెన్స్‌ను మరచిపోలేని విధంగా నిర్వహించాలన్న ఉద్దేశ్యంతో మొదటి నుంచి కాన్ఫరెన్స్‌పై ప్రత్యేక దృష్టిని పెట్టడంతోపాటు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లను మోహన్ ఆధ్వర్యంలోని కమిటీ చేసింది. డిట్రాయిట్ నగరంలో జరిగే తానా 20వ మహాసభల లోగోను సేవకు ప్రాధాన్యం ఇచ్చేలా రూపొందించారు. సేవ సంస్కృతికి జీవం... సమైక్యతకు బలం అంటూ చెప్పే ఈ లోగో అందరినీ ఆకట్టుకుంది. కాన్ఫరెన్స్‌లో ఈసారి ప్రత్యేకంగా భారతదేశానికి వెన్నెముక వంటి రైతును దృష్టిలో పెట్టుకుని వ్యవసాయంలో లాభాన్ని గడించేందుకు వీలుగా అవసరమైన చర్యలను మన రైతులకు తెలియజేసేలా కార్యక్రమాన్ని రూపొందించడం విశేషం. ఇలా ఎన్నో అంశాలతో తానా 20వ మహాసభలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి.




ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో తానా ఆధ్వర్యంలో తాతా కమలమ్మ, వెంకటకృష్ణయ్య ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన మెగా వైద్యశిబిరంలో మాట్లాడుతున్న మధు తాతా, చిత్రంలో మోహన్ నన్నపనేని, జయరాం కోమటి, నరేన్ కొడాలి, లావు అంజయ్య చౌదరి, రజని అకురాతి తదితరులు

# ఉచిత వైద్య శిబిరాలు

## మాతృరాష్ట్రాలలో...

తానా అమెరికాలోని తెలుగువారికి సేవ చేయడంతోపాటు మాతృరాష్ట్రాలలో ఉన్న తెలుగువారికి కూడా తానా సేవలను అందిస్తోంది. తానా ఫౌండేషన్ ద్వారా ఎన్నో కార్యక్రమాలను మాతృ రాష్ట్రాలలో అమలు చేస్తోంది. కోట్లాది రూపాయలతో ఉచిత వైద్య శిబిరాలు, పాఠశాలల నిర్వహణ, లైబ్రరీల ఏర్పాటు, స్కాలర్‌షిప్‌లు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. మోహన్ ఆధ్వర్యంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఫౌండేషన్ ద్వారా చేపట్టిన క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌లు అన్నీ చోట్లా విజయవంతమయ్యాయి. హైదరాబాద్‌లోని బసవ తారకం క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో వివిధ ప్రాంతాల్లో ఈ స్క్రీనింగ్ క్యాంప్‌లను తానా ఫౌండేషన్ ఏర్పాటు చేసింది. 2013లో కృష్ణాజిల్లాలోని పెనమలూరులో డిసెంబర్ 14,15 తేదీలలో ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించారు. జనవరి 23,24 తేదీలలో ఖమ్మంజిల్లాలోని పాల్వంచలో క్యాంప్‌ను నిర్వహించి 750 మందికి పరీక్షలు చేశారు. జనవరి 25,26 తేదీల్లో ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో లయన్స్‌క్లబ్, శ్రీనగర్, కొత్తగూడెం వారి ద్వారా నిర్వహించిన క్యాంప్‌లో అత్యధిక సంఖ్యలో 1150 మంది హాజరయ్యారు. ఫిబ్రవరి 1,2 తేదీల్లో ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో క్యాంప్‌ను



మాటూరుపేటలో రోగులకు కంటి పరీక్ష చేస్తున్న చిత్రం



ఖమ్మం జిల్లా మాటూరుపేటలో నిర్వహించిన వైద్యశిబిరంలో కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న మోహన్ నన్నపనేని, రవి సామినేని



గుంటూరు జిల్లా చిలువూరులో జరిగిన వైద్య శిబిరంలో పాల్గొన్న మోహన్, జయరామ్ కోమటి, నాదేళ్ల గంగాధర్,
యడ్ల హేమ ప్రసాద్, నన్నపనేని రాజకుమారి తదితరులు




చిత్తూరు జిల్లా మదనపల్లెలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ రోగ నిర్ధారణ శిబిరంలో వాసుదేవ రెడ్డి చిన్న తదితరులు

జరిపారు. గుంటూరు జిల్లాలోని పెదనందిపాడులో మార్చి 2014 8,9 తేదీల్లో క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మార్చి 15న ప్రకాశం జిల్లాలోని చీరాలలో, మార్చి 26, 27 తేదీల్లో గుంటూరు జిల్లా కంకటపాలెంలో, ఆగస్టు 30, 31న మదనపల్లెలో, సెప్టెంబర్ 6,7 తేదీల్లో ప్రకాశం జిల్లాలలోని కారంచేడులో, అక్టోబర్ 11,12 తేదీల్లో కృష్ణా జిల్లాలోని నిడమనూరులో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

2014 డిసెంబర్ 10,11 తేదీల్లో గుంటూరు జిల్లా చిలువూరులో కేన్సర్ శిబిరంను, ఖమ్మం జిల్లా పిండిప్రోలులో డిసెంబర్ 13,14 తేదీల్లో, 17న గుడివాడలో కేన్సర్ శిబిరాలను నిర్వహించి వైద్యపరీక్షలు చేశారు. గుంటూరు జిల్లా నూతక్కిలో 20వ తేదీన, కృష్ణాజిల్లా పెద్దవుటపల్లిలో 21వ తేదీన రెండు శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయడం జరిగింది. ఖమ్మం జిల్లాలోని మాటూరుపేటలో సామినేని వేజ్జయ్య మెమోరియల్ ట్రస్టు, తానా, టాకో( తెలుగు అసోసియేషన్ ఆఫ్ సెంట్రల్ ఓహాయొ) ఆధ్వర్యంలో ఉచిత నేత్ర, మధువేహం వ్యాధి నిర్ధారణ చికిత్సా



ప్రకాశం జిల్లాలోని పర్చూరులో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సుబ్బారావు కొల్లా



ప్రకాశం జిల్లా నాగులపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన తానా వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందం



మనవూరి కోసం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాద్, తదితరులు

శిబిరాన్ని నిర్వహించారు.

మోహన్ హయాంలోనే చిత్తూరు జిల్లా మదనపల్లెలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని 2014 ఆగస్టు 30,31వ తేదీల్లో నిర్వహించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), సివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో - అమెరికన్ సెంటర్ హాస్పిటల్ ఆధ్వర్వంలో బిటి కళాశాల 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా తానా ఫౌండేషన్ ట్రస్టీ చిన్నా వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో ఈ క్యాన్సర్ శిబిరాన్ని నిర్వహించారు.

ప్రకాశం జిల్లాలోని పర్చూరులో కొల్లా వెంకటనారాయణ, తులశమ్మ కల్యాణమండపంలో 2013 డిసెంబర్ 22వ తేదీన ఈ ఉచిత వైద్యశిబిరాన్ని సుబ్బారావు కొల్లా ప్రారంభించారు. ఉదరకోశ వ్యాధులతో బాధపడే పేదలను ఆదుకునేందుకు తానా ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, గ్యాస్ట్రో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంట్రాలజీ సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

## మనవూరికోసం...

మోహన్ హయాంలోనే తానా ఫౌండేషన్‌వారు 'మన వూరికోసం' అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. 2014 డిసెంబర్ 27వ తేదీన కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌లో ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ డా. కోడెల శివప్రసాద్ లాంఛనంగా ఆవిష్కరించారు. ప్రవాసులైన తెలుగువారు తమ స్వంత ఊళ్ళను అభివృద్ధి



కర్నూలు జిల్లాలో తానా ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్న శృంగవరపు నిరంజన్



ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో మాట్లాడుతున్న తానా ఫౌండేషన్ చైర్మన్ జే తాళ్లూరి



ప్రకాశం జిల్లా పర్చూరులో జరిగిన గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్య శిబిరంలో మాట్లాడుతున్న సుబ్బారావు కొల్లా

చేసుకోవడానికి వీలుగా ఈ పథకాన్ని తానా ఫౌండేషన్ ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద మెగా ఆరోగ్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెండవ కార్యక్రమం పశ్చిమగోదావరిజిల్లా విజయరాయి గ్రామంలో డిసెంబర్ 29. 30 తేదీల్లో నిర్వహించారు.

## అమెరికాలో...

మోహన్ నన్నపనేని హయాంలో అమెరికాలో కూడా ఎన్నో కార్యక్రమాలను చేశారు. అందులో ఆక్యుప్రెషనర్ వర్క్‌షాప్ ఒకటి. డాలస్‌లో తానా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆక్యుప్రెషర్ వర్క్‌షాప్ విజయవంతమైంది. 2014 జూలై 21వ తేదీన మయూరి రెస్టారెంట్‌లో స్థానిక తెలుగు సంఘం ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) సహకారంతో ఈ వర్క్‌షాపును నిర్వహించారు.

తానా మిడ్ అట్లాంటిక్ డివిజన్, న్యూజెర్సీ ఆధ్వర్యంలో న్యూజెర్సీలో 2014లో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. రెడ్‌క్రాస్ సౌజన్యంతో స్పూర్ విజన్ ఫౌండేషన్‌తో కలిసి 'గివ్ బ్యాక్ టు కమ్యూనిటీ' నినాదంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.




డాలస్‌లో జరిగిన ఆక్యుప్రెషర్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రసాద్ తోటకూర, మురళీ వెన్నం, ఎన్ఎం రెడ్డి, చలపతి, రాజేష్ అడుసుమిల్లి తదితరులు



సేవా కార్యక్రమాల్లో భాగంగా కృష్ణాజిల్లాలోని పెద్దఅవుటపల్లిలో స్కూల్ బ్యాగ్‌లను చిన్నారులకు అందజేసిన మోహన్ నన్నపనేని, జంపాల చౌదరి, లావు అంజయ్య చౌదరి, ప్రసాద్ తోటకూర, అశోక్‌బాబు కొల్లా

# బ్యాక్‌ప్యాక్స్

ప్రతి సంవత్సరం అమెరికాలోని పలు స్కూళ్ళు తెరిచే ముందు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో బ్యాక్‌ప్యాక్ కార్యక్రమాన్ని నిర్వహించడం పరిపాటి. ఈ కార్యక్రమం వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటంటే తమను తమ సమాజంలో కలుపుకున్న అమెరికాకు ఏదైనా చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తానా నిర్వహిస్తోంది. నవనీత కృష్ణ గొర్రెపాటి తన హయాంలో అమెరికాలోని పేద పిల్లలను ఆదుకునేందుకు ఈ బ్యాక్‌ప్యాక్ పేరుతో ఓ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఈ కార్యక్రమం నిరంతరాయంగా సాగుతూనే ఉంది. ఈ బ్యాక్‌ప్యాక్ కింద అమెరికాలోని స్కూళ్ళలో చదువుకుంటున్న పేద పిల్లలకు బ్యాగ్‌లను, ఇతర వస్తువులను ఉచితంగా అందజేస్తుంటారు. తానా అధ్యక్షునిగా మోహన్ నన్నపనేని బాధ్యతలు స్వీకరించిన తరువాత బ్యాక్‌ప్యాక్ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించారు. దాదాపు రెండువేల పైచిలుకు బ్యాక్‌ప్యాక్స్‌ని పిల్లలకు అందించడం ద్వారా తానా చరిత్రలో కొత్త రికార్డును సృష్టించారు. చికాగోలో 2013లో ఆగస్టు 30వ తేదీన బ్యాక్‌ప్యాక్ కార్యక్రమంలో తానా తరపున చౌదరి జంపాల పాల్గొన్నారు. మెట్రో అట్లాంటా తెలుగు సంఘం (తామా), వర్బ్యా ఫౌండేషన్‌తో కలిసి అట్లాంటా నగరంలోని బెథూనె ప్రాథమిక పాఠశాలకు చెందిన పేద విద్యార్థులకు బ్యాగ్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. తానా న్యూఇంగ్లాండ్ ఛాప్టర్ ఆధ్వర్యంలో జరిగిన బ్యాక్‌ప్యాక్ కార్యక్రమంలో మోహన్ నన్నపనేని పాల్గొని చిన్నారులకు స్కూల్‌బ్యాగ్‌లను అందజేశారు. నెబ్రాస్కా రాష్ట్రంలో ఒమాహాలో జరిగిన కార్యక్రమంలో తానా తరపున ప్రసాద్ కొల్లి పాల్గొని స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. అట్లాంటాలో దాదాపు 500 మందికి బ్యాక్‌ప్యాక్ కార్యక్రమం కింద బ్యాగ్‌లను పంపిణీ చేశారు. న్యూజెర్సిలో తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ ఆధ్వర్యంలో బ్యాక్‌ప్యాక్ కార్యక్రమాన్ని నిర్వహించి బ్యాక్‌ప్యాక్స్‌లను విద్యార్థులకు అందజేశారు. డాలస్‌లో కూడా స్థానిక తెలుగు సంఘం




డాలస్‌లో జరిగిన బ్యాక్‌ప్యాక్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టాంటెక్స్ నాయకులు ఉరిమిండి నరసింహారెడ్డి, ప్రసాద్ తోటకూర తదితరులు



పెద్దఅవుటపల్లిలో తానా సేవా కార్యక్రమానికి హాజరైన మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, రావెల్ల కిషోర్‌బాబు, కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే ఆంజనేయులు, వంశీ వల్లభనేని, మోహన్ నన్నపనేని, లావు అంజయ్య చౌదరి పాతూరి నాగభూషణం తదితరులు






వాషింగ్టన్ డిసిలో తానా ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించిన దృశ్యం...

టాంటెక్స్‌తో కలిసి బ్యాక్‌ప్యాక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిట్రాయిట్ నగరంలోని మార్క్‌ట్వెయిన్ ప్రాథమిక పాఠశాలలోని పేద విద్యార్థులకు సెప్టెంబర్ 2013లో స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు.

## అన్నదానం, దుప్పట్ల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో పేదలకు 'ఫీడ్ ద నీడ్' పేరిట ఉత్తర అమెరికాలోని గృహాలు లేని పేదలకు అన్నదానం నిర్వహిస్తుంటారు. మోహన్ నన్నపనేని హయాంలో కూడా ఎక్కువమందికి అన్నదానంతోపాటు, పేదలకు చలి దుప్పట్లను, కోట్‌లను పంపిణీ చేశారు. థ్యాంక్స్ గివింగ్ డేను పురస్కరించుకుని వాషింగ్టన్‌లోని ఎంబ్రీరూకర్ కమ్యూనిటీ షెల్టర్‌లో 100 మందికి అన్నదానం చేశారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్



డిట్రాయిట్‌లో జరిగిన తానా బ్యాక్ ప్యాక్ కార్యక్రమంలో పాల్గొన్న డిట్రాయిట్ తెలుగు సంఘం నాయకులు

విభాగం ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలను 2013 డిసెంబర్ 21,22వ తేదీల్లో చేశారు. క్రిస్‌మస్




అట్లాంటాలో జరిగిన బ్యాక్‌ప్యాక్ పంపిణీ కార్యక్రమం

పర్వదినాన్ని పురస్కరించుకుని తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 21వ తేదీన పెన్సిల్వేనియాలోని పోట్స్‌టౌన్‌లో ఉన్న పేదలకు హార్ట్ ఆఫ్ గాడ్ చర్చ్‌లో అన్నదానం చేశారు. డిసెంబర్ 22వ తేదీన తానా మిడ్ అట్లాంటిక్ న్యూజెర్సి విభాగం ఆధ్వర్యంలో పేదలకు చలికి తట్టుకునే విధంగా కోట్‌లను పంపిణీ చేశారు. న్యూజెర్సిలోని ప్లెయిన్స్‌బోరో టౌన్‌షిప్‌లో ఉన్న పేదలకు వీటిని అందజేశారు.

మేరీలాండ్ రాష్ట్రానికి చెందిన 'హోప్ ఫర్ హ్యూమానిటి సంస్థతో కలిసి ల్యాండోవర్‌లో ఉన్న విలియం కాకా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చలి కోట్లను పంపిణీ చేశారు.




**TANA Emergency Assistance Management TEAM**

## TEAM Square

**If a Telugu person in North America has an emergency, who will he/she call?**
**The simple answer these days is TEAM Square of TANA**

# ఆపన్నహస్తం - ఆత్మీయ బంధం

దేశంకాని దేశంలో ఏదైనా అనుకోని ఆపద ఎదురైతే ఏమి చేయాలో తోచని వారికోసం ఏర్పడింది. తానా టీమ్‌స్క్వేర్. అమెరికాలో ఎవరైనా తెలుగువారు చనిపోయినా, రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎక్కడికి తీసుకెళ్ళాలో తెలియని పరిస్థితిలో ఉన్నవారికి ఊపిరిపోసేందుకు ఏర్పడింది 'తానా టీమ్‌స్క్వేర్. ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఏర్పాటు చేసిన టీమ్‌స్క్వేర్ ఎంతో ప్రజాదరణను పొందింది. అక్టోబర్ 6, 2008న ఈ టీమ్‌స్క్వేర్ ఏర్పాటైంది. ఈ టీమ్‌స్క్వేర్ ఏర్పాటుకు మూలకారణం 2008లో ఎంతోమంది తెలుగువారు ప్రమాదాలకు, దాడులకు గురయ్యారు. చాలామంది విద్యార్థులు చనిపోయారు. వారి గురించి అక్కడి ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అప్పుడు తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న మోహన్ నన్నపనేని ఇది గమనించి చాలా బాధపడి ఏదైనా చేయాలని తలంచారు. వెంటనే తానా బోర్డుకు తన ఆలోచలను తెలియజేశారు. ఏ ఆపదలు వచ్చినా, అత్యవసర సమయంలో ఎవరైనా వచ్చి సాయమందించాలని భావించడం సహజం. ఈ సహాయాన్ని మనమే అందిస్తే బావుంటుందని చెప్పి ఓ ప్రపోజల్ ఇచ్చారు. దానికి బోర్డు ఆమోదముద్ర వేయడంతో తానా టీమ్‌స్క్వేర్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి సహాయ కార్యక్రమాలు అందించడం మొదలైంది. ఆపదలో ఉన్నవారిని కాపాడటమే కాకుండా, ఇకముందు ఇటువంటి ప్రమాదాలు రాకుండా నివారించేందుకు అవసరమైన సూచనలను, సలహాలను కూడా ఇస్తోంది ఈ తానా టీమ్‌స్క్వేర్. అత్యవసర పరిస్థితుల్లో చిక్కుకుపోయిన వారిని ఆదుకునేందుకు ఈ టీమ్‌స్క్వేర్ వలంటీర్లు ఎల్లప్పుడు కృషి చేస్తుంటారు. రోడ్డుప్రమాదం జరిగిన వెంటనే తానా అత్యవసర సహాయక బృందం (టీమ్ స్క్వేర్) సభ్యులు సకాలంలో అక్కడకు వచ్చి వారి మృతదేహాలను స్వస్థలానికి పంపించేందుకు తగిన ఏర్పాట్లు చేయడంతోపాటు వారికి ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తారు. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్పించి వారికి అవసరమైన చికిత్సను కూడా అందిస్తున్నారు. ఇలాంటి సహాయక కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొంటున్న 'తానా' తెలుగువారిని ప్రమాదాలబారి నుంచి రక్షించేందుకు అవసరమైన సలహాలు, సూచనలతో బుక్‌లెట్‌ను రూపొందించడమే కాకుండా, వారిని ఈ విషయంలో చైతన్యపరిచేందుకు వీలుగా భద్రత సెమినార్లను నిర్వహిస్తోంది.

ఉద్యోగాల కోసమూ చదువుకోసమూ బతుకు తెరువు కోసమూ అమెరికా వెళ్లిన తెలుగువారు చాలామంది ఉన్నారు. అమెరికాలోనే స్థిరపడిపోయి కొందరు ఉద్యోగాలు చేస్తుంటే, మరికొందరు ఉన్నత విద్యాభ్యాసాన్ని సాగిస్తున్నారు. ఇక్కడే కుటుంబానికి దూరంగా ఉంటున్న తెలుగువారికి అత్యవసర పరిస్థితుల్లో కుటుంబంలా ఆపన్నహస్తం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటోంది తానా టీమ్‌స్క్వేర్. దీనినే తానా ఎమర్జెన్సీ ఆసిస్టెన్స్ మేనేజ్‌మెంట్ బృందం అని కూడా అంటారు. ఇందులో వందల సంఖ్యలో కార్యకర్తలు పనిచేస్తుంటారు. వీరు కూడా ఉపాధి కోసం అమెరికా వెళ్లి తానాలో సభ్యులైనవారే. వీళ్లంతా తెలుగు వారందరికీ అందుబాటులో




ఉంటారు. ఎవరికైనా ఏదైనా అత్యవసర సాయం కావాల్సివస్తే వీళ్లలో ఏ ఒక్కరికి ఫోన్ చేసినా ఆ సమాచారం మిగతా వందలాది మందికీ అందినట్టే. వాళ్ళు వెంటనే స్పందిస్తారు. కోరినవారికి వెంటనే సహాయం అందుతుంది. వీళ్ల ఫోన్ నెంబర్లు వివరాలు తానా వెబ్‌సైట్‌లో ఉన్నాయి. ఇక్కడికి ఉపాధి కోసం వచ్చేవారిల్లో ఎక్కువమంది యువకులే. వారాంతాల్లో విహారయాత్రలకి వెళ్లి ప్రమాదాలకు గురవుతుంటారు. ప్రతీయేటా అమెరికా వచ్చేవాళ్ల సంఖ్య పెరుగుతోంది. కానీ, ప్రభుత్వాలు ఇక్కడి వారి భద్రత గురించి పెద్దగా పట్టించుకోవు. ఇంతకుముందు ఇక్కడ ఎంతో మంది తెలుగువారు వివిధ ప్రమాదాలకు గురయ్యారు. విద్యార్థులు చనిపోయారు. కానీ, ఎవరూ స్పందించలేదు. దానిని గమనించిన మోహన్ నన్నపనేని బాధపడ్డారు. ఎవరికోసమో చూడటమెందుకు ఇక్కడున్న తెలుగువాళ్లమే ఒకరికి ఒకరం సాయపడదాం. అత్యవసర సమయాల్లో మనవాళ్లని ఆదుకుందాం అని ఆలోచించి, తన ఆలోచనను బోర్డు సమావేశంలో ప్రతిపాదించాను. అక్కడ అందరూ ఒకే ఆనడంతో టీమ్ స్క్వేర్ అవిర్భవించింది అని మోహన్ అంటారు. దీనికోసం ఓ సహాయ నిధిని ఏర్పాటు చేశారు. ఇంజినీర్లు, వ్యాపారవేత్తలు, డాక్టర్లు ఇలా ఎంతోమంది తెలుగువారు ఈ నిధికి విరాళాలు ఇచ్చారు.

మిజోరిలో, మేరీలాండ్‌లో, వర్జీనియాలో ఇలా పలు నగరాల్లో రోడ్డు ప్రమాదంలో తెలుగు పిల్లలు మరణించి నప్పుడూ, చికాగోలో, న్యూజెర్సిలో అగ్నిప్రమాదాలలో మన తెలుగువారు నిరాశ్రయులైనప్పుడు, కనెక్టికట్, టెన్నెస్సి, టెక్సాస్‌లో తెలుగువాళ్ళు హత్యకు గురైనప్పుడు, ఇదికాకుండా అనేక సమస్యలతో తెలుగు యువతీ యువకులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు, వేలాదిమంది విద్యార్థులు ట్రైవ్యాలీ, నార్తర్న్ వర్జీనియా యూనివర్సిటీలు మూతపడటం వలన ఇమ్మిగ్రేషన్ ఇబ్బందుల పాలైనప్పుడు, ఇంకా అనేక ఆపదసమయాల్లో నిస్వార్థంగా ముందుకు వచ్చి, ఓపికతో, చొరవతో, తెగువతో అవిశ్రాంతంగా టీమ్‌స్క్వేర్ వలంటీర్లు సేవలందిస్తున్నారు.

వివిధ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయినవారి బంధువులకు తక్షణసాయం అందించడం మృతదేహాన్ని స్వదేశానికి తీసుకెళ్లడానికి కావాల్సిన ప్రభుత్వ లాంఛనాలను పూర్తిచేయడం ఎవైనా దాడుల్లో గాయపడ్డవారికి చట్టపరమైన రక్షణ లభించేలా చూడ్డం వంటివీ టీమ్‌స్క్వేర్ చేస్తూనే ఉంది. అంతేకాదు అమెరికాలో ప్రభుత్వ చట్టల గురించి కొత్తగా వచ్చేవారికి అవగాహన కల్పిస్తోంది.

అమెరికా చట్టాల ప్రకారం ఎలా ప్రవర్తించాలి వంటి వివరాలన్నీ తానా వెబ్‌సైట్ ద్వారా అందరికీ తెలియజేస్తున్నారు. దాంతోపాటు బుక్‌లెట్‌ను కూడా టీమ్‌స్క్వేర్ విభాగం ప్రచురించి పంపిణీ చేసింది. ఒక్కో సంఘటన ఒక్కో పాఠం లాంటిదే. ఇక్కడ నైట్‌షిఫ్ట్‌లో ఉద్యోగాలు చేయడం కాస్త ప్రమాదమే. ముఖ్యంగా దోపిడీలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ఉద్యోగాల్లో చేరొద్దనే చెబుతుంటాం.

మా ద్వారా సహాయం పొందినవాళ్లు ఇప్పుడు ఇతరులకు సాయపడతాం అంటూ మా దగ్గరికి వస్తున్నారు అని చెబుతారు మోహన్. తెలుగువారి టీమ్‌స్క్వేర్‌ను స్ఫూర్తిగా తీసుకుని అమెరికాలోని ఇతర భారతీయ భాషా సంఘాలు కూడా ఎంతోమందిని ఆదుకునేందుకు ముందుకు వచ్చాయి.

## టీమ్‌స్క్వేర్ సూచనలు ఇవే...

పలువురు తల్లితండ్రులు తమ కుమారులను, కుమార్తెలను ఉన్నత విద్యాభ్యాసంకోసం అమెరికాకు పంపడం మామూలుగా జరిగేదే. కాని అమెరికాకు వచ్చే ముందే అక్కడి వాతావరణం, అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చుకోకుండా అమెరికాకు వచ్చేస్తుం టారు. ప్రతి సంవత్సరం అమెరికాకు వచ్చే తెలుగు విద్యార్థులు చాలామంది తగినంత ఆర్థిక సహాయం లేకపోయినా అక్కడ పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసి చదువుకోవచ్చని అనుకుంటారు. క్యాంపస్ ఉద్యోగాలు దొరకడం ఈజీ కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇటువంటి విద్యార్థులు తప్పనిసరై కొన్ని సాహసాలకు పాల్పడుతారు. అదే వారిని ఇబ్బందుల్లోకి పడవేస్తుంది. సాధారణంగా అమెరికాకు వచ్చే విద్యార్థి ఒకటి రెండు సెమిస్టర్లకు సరిపోయే డబ్బుతో వస్తుంటారు. ఇలా కాకుండా చదువుకు సరిపోయేంత ఆర్థిక వనరులతోనే రావడం వల్ల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. యూనివర్సిటీ బయట పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చాలా ఆకర్షణీయంగానే ఉంటాయి. అయితే కొన్ని ఉద్యోగాల్లో రిస్క్ ఉంటుంది. కన్వీనియన్స్ స్టోర్స్, గ్యాస్ స్టేషన్స్, డెలివరి ఉద్యోగాలలో నగదు, డబ్బు తాలూకు బాధ్యతేకాక, అర్ధరాత్రుళ్ళు కూడా పనిచేయాల్సి ఉంటుంది. తీవ్ర నేర ప్రాంతాల్లో తిరగడం వల్ల ప్రమాదాలు ఎదురవుతుంటాయి. చాలామంది విద్యార్థులు తోటి భారతీయులు కనిపిస్తే ఇంగ్లీష్‌లో కాక భారతీయ భాషల్లోనే మాట్లాడుతారు. వీరి భాష పక్కనున్న వాళ్ళకు అర్థంకాక అపార్థం చేసుకునేలా ఉండి గొడవకు దారి తీస్తుంటుంది. స్థానిక విద్యార్థులతోనూ, తోటి భారతీయులతోనూ కలిసిమెలిసి గడిపే ప్రయత్నం చేయకపోవడం వల్ల అక్కడ ఉన్నవారు తెలుగువారిని పరాయివాళ్ళుగా భావిస్తుంటారు.

## డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం

అమెరికాలో తెలుగువాళ్ళకు ఎదురవుతున్న దుర్ఘటనలో చాలా సంఘటనలు కారు ప్రమాదాల వల్లనే జరుగుతున్నాయి. సీట్‌బెల్ట్ పెట్టుకోకుండా ఉండటం వల్ల కారు ప్రమాదాల్లో వారు ప్రాణాలను కోల్పోతున్నారు. కారు నడిపేముందు సరైన శిక్షణను తీసుకోకపోవడం వల్ల నియమనిబంధనలు తెలియక కంగారు, అయోమయంతో ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను



**TANA TEAM Square's Activities (2009-2015)**

**TEAM Square has been helping numerous requests**

**Four Telugu Students died** in a fatal car accident, with one critically injured. The accident happened at 1:45 a.m. on 03/21/2009 in the West St. Louis County town of Des Peres. The Highway Patrol said Miller, a 12-year veteran of the Sunset Hills police department, was driving in the wrong lane at the intersection of Des Peres Road and Dougherty Ferry Road when her Mitsubishi struck a Honda with five people inside. Everyone in the Honda except the driver, Nitheesh died instantly.
The Victims who lost their lives:
Priyadarasini Muppavarapu (22),
Anitha Lakshmi Veerapaneni (23)
Anusha Anumolu (23)
Satya Subhakar Chinta (25)
Officer Miller was convicted and sentenced for 8 years in prison.

The entire Indian community is shocked with the horrifying news. TEAM Square volunteers Trujakar Veeramachaneni and Dr. Prasad Bandi, along with a few other TANA members, rushed to the hospital where the victims were transported and worked tirelessly in assisting the families, friends and relatives of the victims. TANA Team Square alerted the Telugu community and sought donations to facilitate sending the bodies to India. More than 1,700 donors responded with generous contributions. Prasad Bandi travelled to Chicago to get permits from the Indian embassy, and Mohan Nannapaneni, TANA Treasurer, travelled to St Louis, each at his own expenses to coordinate and expedite the transportation. TEAM Square was successful in sending the bodies to the families in record time. A wake/visiting service was held in St. Louis before the bodies were transported to India. Hundreds of friends, relatives and local Telugu people attended the service. TANA paid $23,320, in full, for the funeral home services and transportation to India, from the donations raised for TEAM Square. TANA distributed additional $40,000.00 among the four families of the victims. The parents were very pleased with the support and response provided by the donors, TANA and its TEAM Square.

Rajiv Reddy Malladi, 28 yrs, Hyderabad, a computer science graduate, met with a train accident on Monday, March 23, 2009 at 9:30 AM at 40th St, Sunnyside, NY and was killed at the scene.

Mohan Nannapaneni, TANA Treasurer assisted the funeral service along with the help of TEAM Square volunteers, Jay Talluri, Sriharsha Garikapati, Suneel Bathina and Vijay Pati. TANA paid the full cost of $2,113.00 for the funeral services held in Long Island, NY.

A Telugu young man, Rudhraraju, 31, quality engineer at Toyota Motors in Atlanta, was found killed in his apartment in Atlanta on 02/05/2009.

Prasad Thotakura, TANA Secretary, along with other TANA Volunteers and the Telugu Association of Metro Atlanta helped to send the body to his family in India. TANA contributed $2,500 from its TEAM Square funds.

Shashank Pulluru, pursuing his MBA at Middle Tennessee State University, Murfreesboro, TN was shot on 11/15/2008 the early hours of Saturday in Murfreesboro.

TANA TEAM Square volunteer, and Tennessee Andhra Samithi president, Satyanarayana Rao Vadlamudi responded to the incident and assisted Shashank and his parents. TANA provided $500 financial aid to Shashank. TANA worked closely with Tennessee Andhra Samithi to provide necessary support to Shasank and his parents. Shashank recovered from near death and returned to join his family in Warangal, India.

తానా టీమ్ స్క్వేర్‌ద్వారా ఆదుకున్న వారిలో వీరు కొందరు...

పోగొట్టుకుంటున్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తుంటారు. ట్రాఫిక్ నియంత్రణ సూత్రాలను పాటించకుండా డ్రైవింగ్ చేయడం చాలా ప్రమాదకరం.

## దొంగతనాల జోరు!

గత కొంతకాలంగా దొంగలకు భారతీయుల ఇళ్ళు ప్రముఖ కేంద్రాలుగా మారాయి. భారతీయులు ధరిస్తున్న ఖరీదైన నగలను, లగ్జరీని చూసి దొంగల దృష్టి భారతీయులపైనే ఉంది. దాదాపు అందరూ ఖరీదైన నగలను ఇంట్లోనే పెట్టుకోవడం అలవాటు. పార్టీల లోనూ, ముఖ్య సమావేశాల్లోనూ నగలు ధరించిన భారతీయ మహిళలను వెంబడించి దోచుకోవడం ఇటీవలికాలంలో ఎక్కువగా జరుగుతోంది.

## వీసాపై అవగాహన లేక...

వీసా స్థితి, పరిధి, హక్కులపై తగిన అవగాహన లేకపోవడంతో భారతీయులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇమ్మిగ్రేషన్ చట్టాన్ని అతిక్రమిస్తే జైలు, దేశ బహిష్కరణ వంటి శిక్షలు పడే అవకాశం ఉంది.అమెరికా చట్టాలపై అవగాహన లేక కొంతమంది ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు.

## చిన్న తప్పుతో కెరీర్ నాశనం...

ఎవరినైనా సరే, కుటుంబ సభ్యులనైనా హింసించడం ఇక్కడ తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. అభిప్రాయ విభేదాలు తలెత్తినప్పుడు ఆవేశంలో చేయి చేసుకోవడం లాంటి సంఘటనలకు పాల్పడితే మీరు మీ కెరీర్‌ను కోల్పోయినట్లే. గృహ హింస చాలా తీవ్రమైన నేరం కాబట్టి భార్యతోనైనా ఘర్షణపడకండి.

## ఇంటర్నెట్ వ్యసనం...

చాలామంది ఇంటర్నెట్‌ను అపరిచిత వ్యక్తులతో శృంగార సంభాషణలు జరిపేందుకు ఉపయోగిస్తుం టారు. కాని పోలీసులు ఇలాంటి విషయాలపై జరిపే స్టింగ్ ఆపరేషన్స్‌లో చాలామంది దొరికిపోయి శిక్ష అనుభవిస్తున్నారు. వెబ్‌సైట్స్ ద్వారా బెదరించడం, నీచమైన సందేశాలు పంపడం వల్ల పెద్దగా ఉపయోగం లేకపోయినా కష్టాలు మాత్రం పడాల్సి వస్తుంది.



ఇటువంటి ప్రమాదాల బారినుంచి తప్పించటానికే తానా టీమ్ స్క్వేర్...

## టీమ్ స్క్వేర్ ఎలా సహాయపడుతోంది..

అమెరికాలోని పెద్ద అసోసియేషన్‌లలో ఒకటిగా పేరు తెచ్చుకున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఇప్పుడు తెలుగువారి భద్రతకు, వారి కష్టసుఖాలలో పాలుపంచుకునేందుకు సహాయ పడుతోంది. ముఖ్యంగా తానా నెలకొల్పిన అత్యవసర సహాయక బృందం (టీమ్ స్క్వేర్)  ఆపదలో ఉన్న తెలుగువారిని ఆదు కోవడంలో ఎల్లప్పుడూ ముందుంటోంది. ఎక్కడైనా రోడ్డు ప్రమాదం లో తెలుగువాళ్ళు గాయపడినా, లేదా మృత్యువాతపడినా వెంటనే అక్కడకు వెళ్ళి గాయపడిన వారిని దగ్గరలోని ఆస్పత్రిలో చేర్పించి మంచి చికిత్సను అందిస్తుంది. ప్రాణాలు కోల్పోయిన వారి మృత దేహాలను స్వస్థలానికి పంపేందుకు అవసరమైన అనుమతు లను సంపాదించి, అందుకయ్యే ఆర్థిక భారాన్ని భరించి స్వరాష్ట్రానికి పంపిస్తుంది. తెలుగువారికి ఇమ్మిగ్రేషన్ విషయాలలో ఎదురయ్యే సమస్యల నివారణకు కూడా తగిన సహాయాన్ని తానా అందిస్తోంది. వారిలో ఈ విషయమై అవగాహన కల్పించేందుకు వలసచట్టాలపై సెమినార్లను, నిపుణులతోనూ సలహాలను అందిస్తోంది.

ఆరోగ్య బీమా విషయంలో తెలుగువారు తగిన శ్రద్ధ చూపక పోవడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తీవ్ర ఆర్థికభారాన్ని మోయాల్సి వస్తోంది. ఈ విషయంలో కూడా తానా తగిన చొరవ చూపుతూ తెలుగువారికి ఆరోగ్య బీమాను అతి తక్కువకే లభ్యమ య్యేలా చూసేందుకు ఆయా సంస్థలతో సంప్రదింపులు చేస్తోంది.

# హుదూద్ తుపాన్ బాధితులకు తానా ఆపన్నహస్తం

## ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 2 కోట్ల విరాళం




హుదూద్ బాధితులకు సహాయార్థం రూ. 2కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేస్తున్న తానా నాయకులు

హుదూద్ తుపాన్ బాధితుల సహాయార్థం ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సేకరించిన 2 కోట్ల రూపాయలను తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని ఆధ్వర్యంలో తానా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు డిసెంబర్‌లో జరిగిన చైతన్యస్రవంతి వేడుకల్లో భాగంగా కలిసి అందజేశారు. ఉత్తరాంధ్రలో 2014లో సంభవించిన హుదూద్ తుపాన్ వల్ల తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకునేందుకు తానా విరాళాలను సేకరించింది.

సిద్దార్థ మెడికల్ కళాశాల అల్యూమ్ని తరపున 50 వేల డాలర్లు, గ్రేటర్ బోస్టన్ తెలుగు సంఘం నుంచి 10వేల డాలర్లు, నెబ్రాస్కా తెలుగు సమితి నుంచి 10వేల డాలర్లు, రోచెస్టర్ ఇండియన్ కమ్యూనిటీ తరపున 9 వేల డాలర్లు, జాక్సన్ విల్లే తెలుగు సంఘం నుంచి, టక్సాన్ తెలుగు సంఘం (అరిజోనా), కనెక్టికట్ తెలుగు సంఘం, న్యూయార్క్ తెలుగు లిటరరీ అండ్ కల్చరల్ అసోసియేషన్, సిన్సినాటి తెలుగు ఫౌండేషన్ వంటి సంఘాలు ఇచ్చిన నిధులతోపాటు తానా స్వయంగా విరాళాలను పోగు చేసి ముఖ్యమంత్రి సహాయనిధికి 2 కోట్లరూపాయలను అందజేసింది.

తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని, తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చౌదరి జంపాల, తానా బోర్డ్ డైరెక్టర్స్ చైర్మన్ డాక్టర్ నరేన్ కొడాలి, తానా ఫౌండేషన్ చైర్మన్ జయశేఖర్ తాళ్ళూరి, తానా కార్యదర్శి సతీష్ వేమన, కోశాధికారి మధు టాటా, డైరెక్టర్, మాజీ అధ్యక్షుడు జయరామ్ కోమటి, 20వ తానా కాన్ఫరెన్స్ కన్వీనర్ గంగాధర్ నాదెళ్ల, సంయుక్త కోశాధికారి అంజయ్య చౌదరి, ప్రాంతీయ ప్రతినిధులు రజని ఆకురాతి, రావు యలమంచిలి, అనిల్ లింగమనేని, గౌతమ్ గుర్రం, తానా ఫౌండేషన్ ట్రస్టీలు శ్రీనివాస్ గోగినేని, వాసుదేవరెడ్డి చిన్నా, హేమ కానూరు, ఆరోగ్య శిబిరాల కో ఆర్డినేటర్ అశోక్ బాబు కొల్లా చంద్రబాబును కలిసి ఈ విరాళాల చెక్కును అందజేశారు. *



లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ సొంత భవన నిర్మాణంకోసం హైదరాబాద్‌లో జరిగిన చైతన్యస్రవంతి వేడుకల్లో గాయకుడు రామాచారికి విరాళాన్ని అందజేసిన తానా నాయకులు మోహన్ నన్నపనేని, సతీష్ వేమన, మధుతాతా, ప్రసాద్ తోటకూర, ప్రసాద్ గారపాటి తదితరులు

# చైతన్య స్రవంతి - 2014

తానా ప్రతి రెండేళ్ళకోమారు నిర్వహించే మహాసభల ముందు మాతృరాష్ట్రాలలో సేవా కార్యక్రమాలను నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. చైతన్య స్రవంతి పేరుతో నిర్వహించే సేవా, సాంస్కృతిక కార్యక్రమాలలో తెలుగు భాషకు సేవ చేసినవారిని సత్కరించడం, జానపద కళలను వెలికి తీసి ప్రదర్శించడం జరుగుతుంది. జానపద కళాకారులను ప్రోత్సహించడం జరుగుతుంది. మోహన్ నన్నపనేని ఆధ్వర్యంలో ఈసారి జరిగిన చైతన్యస్రవంతి కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ఖమ్మం, నర్సాపురం, నెల్లూరు, కృష్ణా జిల్లాలలో నిర్వహించిన తానా చైతన్యస్రవంతి కార్యక్రమాలకు అందరి నుంచి మంచి స్పందన వచ్చింది. 2014 డిసెంబర్ 11వ తేదీన హైదరాబాద్‌లోని భారతీయ విద్యాభవన్‌లో నిర్వహించిన చైతన్యస్రవంతి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి



హైదరాబాద్‌లో జరిగిన చైతన్య స్రవంతి 2014 వేడుకలను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

జగదీశ్వర్ రెడ్డి, ఇతర పార్టీల నాయకులు, తానా నాయకులు, అభిమానులు హాజరయ్యారు. లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ



హైదరాబాద్‌లో నిర్వహించిన చైతన్యస్రవంతి కార్యక్రమంలో కోయ నృత్యం ప్రదర్శిస్తున్న చిత్రం



నెల్లూరులో జరిగిన తానా చైతన్యస్రవంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న మోహన్ నన్నపనేని




నెల్లూరులో జరిగిన చైతన్యస్రవంతి కార్యక్రమంలో డప్పు కొడుతున్న కళాకారులు



విజయవాడలో జరిగిన చైతన్యస్రవంతి కార్యక్రమంలో పాల్గొన్న మోహన్ నన్నపనేని, గంగాధర్ నాదెళ్ళ, జంపాల చౌదరి,
జయరామ్ కోమటి తదితరులు

వ్యవస్థాపకుడు గాయకుడు రామాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ భవన నిర్మాణానికి తానా 45 లక్షల రూపాయలను విరాళంగా అందించింది.

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో గోదావరి ఒడ్డున బాపు కాంస్య విగ్రహాన్ని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నాయకుల సమక్షంలో డిసెంబర్ 15వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి ఆవిష్కరించారు. తెలుగుజాతికి వెలుగు తెచ్చిన బాపులాంటి వాళ్ళను అందరూ గుర్తుంచుకునేలా ఉండటంకోసం ఇక్కడ బాపు కాంస్య విగ్రహాన్ని తానా ఏర్పాటు చేసింది.

నెల్లూరులోని విపిఆర్ ఫంక్షన్ హాలులో డిసెంబర్ 18వ తేదీన చైతన్యస్రవంతి వేడుకలు జరిగాయి. మన సంస్కృతిలో భాగమైన గంగిరెద్దుల విన్యాసాలు, కర్రసాము, కీలుగుర్రాల నృత్యాలు, నెమలి నృత్యాలు, పండరి భజనలు, తప్పెట్ల విన్యాసాలు, ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక పుస్తకాల ప్రదర్శనను ఈ చైతన్యస్రవంతిలో ఏర్పాటు చేశారు. సాహిత్య సాంస్కృతిక, పత్రికారంగం, వ్యవసాయ రంగాల్లో విశేషంగా కృషి చేసిన పలువురిని మోహన్ నన్నపనేనితోపాటు, ఇతర తానా నాయకులు ఘనంగా సన్మానించారు. ఖమ్మంలో జరిగిన తానా యువజనోత్సవాల్లో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు. యువ - 2014 పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విజయవాడలో డిసెంబర్ 21వ తేదీన నిర్వహించిన తానా చైతన్య స్రవంతి కార్యక్రమాలు కనువిందు చేశాయి. లక్కీపేటలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినుల బృందం ప్రదర్శించిన బ్యాండ్, తప్పెటగుళ్ళకు అద్భుత స్పందన వచ్చింది. వారి ప్రతిభను గుర్తించిన తానా కార్యవర్గం వారిని మరింత ప్రోత్సహించేలా 2015 తానా మహాసభల్లో వారి ప్రదర్శనను ఏర్పాటు చేసి కొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టింది. భద్రాచలం ప్రాంతానికి చెందిన కొమ్ము వాయిద్య ప్రదర్శన ఆకట్టుకుంది. గుంటూరు జిల్లాకు చెందిన రాధామాధవం నృత్య కళాకారుల బృందం కృష్ణతాండవం మైమరపించింది. వరంగల్ ప్రాంతానికి చెందిన లంబాడీ నృత్యాలు, ఆదిలాబాద్‌కు చెందిన గోండీ నృత్యాంశాలు విశేషంగా అలరించాయి. భరతవేదమున అంటూ మిక్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, కృష్ణలంకకు చెందిన వంగవీటి మోహనరంగా యోగా స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన శివ తాండవ ృత్యం ప్రేక్షకులను కట్టిపడేశాయి.



**ఖమ్మం జిల్లాలో జరిగిన తానా యువజనోత్సవాల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మెమొంటో అందజేస్తున్న మోహన్ నన్నపనేని, జయరాం కోమటి, జంపాల చౌదరి, గంగాధర్ నాదెళ్ళ, సతీష్ వేమన తదితరులు...**

# కవులు, కళాకారులకు సన్మానం



తెలుగు భాషకు , సంస్కృతికి కృషి చేస్తున్న ప్రముఖులను గుర్తిస్తూ.. తన కార్యక్రమాల్లో వారిని ఘనంగా సత్కరిస్తున్న తానా

తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని హయాంలో 2014 డిసెంబర్‌లో స్వరాష్ట్రంలో జరిగిన చైతన్యస్రవంతి వేడుకల్లో పలువురు కళాకారులను, కవులను సత్కరించారు. డా. పి. ఆలేఖ్య (నృత్యం), శ్రీమతి నిత్య సంతోషిణి (సంగీతం), డా. చుక్కా సత్తయ్య (ఒగ్గుకథ), జె.కె. భారవి (సాహిత్యం), అంపశయ్య నవీన్ (సాహిత్యం), బివిఆర్ చారి (శిల్పం), శంకర్ పామర్తి (కారికేచర్), మువ్వ శ్రీనివాస్‌లను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు.

నెల్లూరులో చైతన్యస్రవంతి కార్యక్రమంలో భాగంగా తానా ఏర్పాటు చేసిన 'గిడుగు రామ్మూర్తి స్మారక తెలుగు భాషా పురస్కారం 2014 సంవత్సరానికిగాను ఆచార్య రవ్వా శ్రీహరికి అందజేశారు. నిఘంటు రూపకల్పనలో, సాంకేతిక, మాండలిక పదకోశాల నిర్మాణంలో ఎనలేని కృషి చేసినందుకుగాను ఆయనకు ఈ పురస్కారాన్ని తానా అందజేసింది.

విజయవాడలోని మొగల్రాజపురంలోని ఎ1 కన్వెన్షన్ సెంటర్‌లో డిసెంబర్ 21వ తేదీన జరిగిన కార్యక్రమాల్లో కళారంగంలో 70 ఏళ్ళ నుంచి విశేష సేవలు అందించిన ప్రజానటుడు కర్నాటి లక్ష్మీనరసయ్య, వయోలిన్ విద్వాంసులు అన్నవరపు రామస్వామి, రంగస్థల కళాకారులు ఆచంట వెంకటరత్నంలను తానా సంఘం అధ్యక్షుడు మోహన్ నన్నపనేని, తానా మాజీ అధ్యక్షులు జయ రామ్ కోమటి, తానా 20వ మహాసభల కన్వీనర్ నాదెళ్ళ గంగాధర్ వారిని ఘనంగా సత్కరించారు. *




హైదరాబాద్‌లో జరిగిన చైతన్య స్రవంతి కార్యక్రమంలో తానా నాయకులు




హైదరాబాద్‌లో జరిగిన చైతన్య స్రవంతిలో అందరినీ అలరించిన లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీవారి 108 మంది పిల్లల ఆట పాట




అస్టిన్ దీపావళి వేడుకల్లో మాట్లాడుతున్న మోహన్ నన్నపనేని, మురళీ వెన్నం, చలపతి, రవి పొట్లూరి, మధు తాతా, లావు అంజయ్య చౌదరి తదితరులు

# వివిధ నగరాల్లో తానా సాంస్కృతిక కార్యక్రమాలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరిస్తుంటాయి. మోహన్ నన్నపనేని ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత స్థానిక తెలుగు సంఘాలతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించారు. దసరా, దీపావళి వంటి వేడుకలను స్థానిక తెలుగు సంఘాలతో కలిసి నిర్వహించడంతోపాటు చాలా కార్యక్రమాలకు మోహన్ నన్నపనేని స్వయంగా హాజరై తానా చేస్తున్న కార్యక్రమాలను అందరికీ వివరించారు. దీనివల్ల తానాకు వివిధ చోట్ల మంచి ఆదరణ లభించడమే కాక తానా చేస్తున్న కార్యక్రమాలకు మద్దతు కూడా లభించింది.




డెలావేర్‌వ్యాలీలోని హిందూ టెంపుల్‌లో జరిగిన తానా దసరా వేడుకల్లో దీపు, అంజనా సౌమ్య పాటలు పాడుతున్న దృశ్యం

## డెలావేర్‌వ్యాలీలో...

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం, డెలావేర్ హిందూ దేవాలయం సహకారంతో 2013 అక్టోబర్ నెలలో దసరా వేడుకలను వైభవంగా నిర్వహించారు. తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేనితోపాటు తానా నాయకులు పలువురు

ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గాయనీ గాయకులు అంజనా సౌమ్య, రవి దీపు, రేలారే ఫేమ్ రవి సంగీత విభావరి ఉల్లాసపరిచింది. ఈ కార్యక్రమంద్వారా స్థానిక హిందూ దేవాలయానికి పదివేల డాలర్లకుపైగా నిధులు సమకూర్చడాన్ని డెలావేర్ తెలుగువారు ప్రశంసించారు.



చికాగోలో జరిగిన టిటిఏ వేడుకల్లో మోహన్, జంపాల చౌదరిలకు మెమొంటో అందజేస్తున్న యుగంధర్ యడ్లపాటి

## చికాగోలో...

ట్రైస్టేట్ తెలుగు అసోసియేషన్ 30వ వార్షిక వేడుకలు లెమాంట్‌లోని హిందూ టెంపుల్ ఆఫ్ గ్రేటర్ చికాగోలో నవంబర్ 16వ తేదీన ఘనంగా జరిగాయి. తానా ప్రెసిడెంట్ మోహన్ నన్నపనేని, తానా వైస్ ప్రెసిడెంట్ డా. జంపాల చౌదరి, కాన్సల్ జనరల్ డాక్టర్ ఔసఫ్ సయీద్ ముఖ్య అతిధులుగా ఈ వేడుకలకు హాజరయ్యారు. 320 మందికిపైగా కళాకారులు ఈ వేడుకల్లో తమ ప్రదర్శనలిచ్చారు. మెలోడియస్ మూమెంట్స్ పేరుతో గాయని సునీతతో నిర్వహించిన సంగీత విభావరి అందరినీ మురిపించింది.

## ఫిలడెల్ఫియాలో...

ఉత్తర అమెరికా తెలుగు సంఘం, హిందూ టెంపుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఫిలడెల్ఫియాలోని అలెన్ టౌన్‌లో ఉన్న హిందూ టెంపుల్‌లో 2013 నవంబర్ 17వ తేదీన దీపావళి వేడుకలను వైభవంగా నిర్వహించారు. తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. . గాయనీ గాయకులు అంజనా సౌమ్య, దీపు, శ్రీనివాస్ జోస్యుల, శ్రీకాంత్ తదితరులు తమదైన రీతిలో వచ్చినవారిని ఉత్సాహపరిచారు.

టిఎజిడివి 40వ వార్షికోత్సవ వేడుకలు 2013 జూన్ 28,29 తేదీల్లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో తానా ప్రెసిడెంట్ మోహన్ నన్నపనేనిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం స్మృతులు మరువలేనిదని, నందమూరి బాలకృష్ణ, సిఎం రమేష్, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి వంటి నాయకుల సమక్షంలో మోహన్‌కు సన్మానం జరగడం విశేషం.

గ్రేటర్ డెలావేర్ వ్యాలీ తెలుగు సంఘం ఆధ్వర్యంలో జయనామ సంవత్సర ఉగాది వేడుకలను 2014 ఏప్రిల్ 26వ తేదీన ఘనంగా నిర్వహించారు. ఫిలడెల్ఫియాలోని కింగ్ ఆఫ్ ప్రష్యాలోని అప్పర్ మెరియన్ హైస్కూల్‌లో జరిగిన ఈ ఉగాది వేడుకలకు తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

## అస్టిన్‌లో..

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో అస్టిన్‌లోని మేనర్ హైస్కూల్ ఫర్ఫార్మింగ్ ఆర్ట్ సెంటర్‌లో నవంబర్ 23వ తేదీనజరిగిన టాలీవుడ్ హంగామా కార్యక్రమం ఆకట్టుకుంది. .తానా అధ్యక్షులు మోహన్ నన్నపనేని ఇతర తానా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



హారీస్‌బర్గ్ తెలుగు అసోసియేషన్ వేడుకల్లో మోహన్ మాట్లాడుతున్న చిత్రం

## హేరీస్‌బర్గ్‌లో..

పెన్సిల్వేనియా రాష్ట్ర రాజధాని హేరిస్ బర్గ్‌లో తానా




సహకారంతో స్థానిక తెలుగు సంఘం హేరీస్‌బర్గ్ తెలుగు సమితి ఆధ్వర్యంలో 2013 దీపావళి వేడుకలను ఘనంగా జరిపారు. ఈసందర్భంగా మోహన్ నన్నపనేనిని ఘనంగా సత్కరించారు. అంజనా సౌమ్య, దీపు తదితరులు తమ పాటలతో ఆహుతులను ఆకట్టుకున్నారు.

## వాషింగ్టన్‌లో...

బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం (జిడబ్ల్యుటిసిఎస్) ఆధ్వర్యంలో ఫెయిర్‌ఫ్యాక్స్‌లోని ఉడ్‌సన్ హైస్కూల్‌లో 2014 సంక్రాంతి వేడుకలకు తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని ముఖ్య అతిథిగా హాజరయ్యారు.




అల్బనీ తెలుగు అసోసియేషన్ వేడుకల్లో మాట్లాడుతున్న అధ్యక్షుడు నాదేళ్ల శ్రీనివాస్




కొలంబస్‌లోని ఒహాయోలో జరిగిని టాకో 30వ వార్షికోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న మోహన్ నన్నపనేని. చిత్రంలో సతీశ్ వేమన, జోగేశ్వరరావు పెద్దిబోయిన, అశోక్ బాబు కొల్లా తదితరులు

జిడబ్ల్యుటిసిఎస్ 40వ వార్షికోత్సవ వేడుకలకు కూడా మోహన్‌తోపాటు పలువురు తానా నాయకులు హాజరయ్యారు. తానాకి మొదటి నుంచి ఈ సంస్థతో ఉన్న అనుబంధాన్ని పురస్కరించుకుని తానా తరపున ఎక్కువ మంది వచ్చారు.

## న్యూజెర్సిలో...

న్యూజెర్సిలో స్థానిక తెలుగు సంఘం తెలుగు కళాసమితి (టిఫాస్) ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు జరిగాయి. తానా సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు తానా నాయకులు పాల్గొన్నారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాయకులతో న్యూజెర్సిలోని ఎడిసన్‌లో తానా మిడ్ అట్లాంటిక్ న్యూజెర్సి విభాగం ఆధ్వర్యంలో 2014 'మీట్ అండ్ గ్రీట్' పేరుతో ఓ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చారు. ఎడిసన్‌లోని కోరియాండర్ పార్టీ హాల్‌లో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని, తానా కార్యదర్శి సతీష్ వేమనతోపాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.



దీపావళి వేడుకలకు హాజరైన మోహన్ నన్నపనేని, జే తాళ్లూరి, హరీశ్ కోయ, రవి పొట్లూరి, రావు యలమంచిలి

## ఓర్లాండోలో..

ఓర్లాండోలో తానా ఫౌండేషన్ ఫండ్ రైజర్ కార్యక్రమం జరిగింది. 2013 జూలై 13వ తేదీన ఈ కార్యక్రమం జరిగింది. సంగీత దర్శకుడు మణిశర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మోహన్ నన్నపనేని, జే తాళ్ళూరి, మధు తాతా, పూర్ణ వీరపనేని తదితరులు పాల్గొన్నారు.

## జాక్సన్‌విల్లేలో...

జాక్సన్‌విల్లే తెలుగు సంఘం ఆధ్వర్యంలో జూలై 14, 2013న జాక్సన్‌విల్లేలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ ఫ్లోరిడాస్ లాజారే థియేటర్‌లో సంగీత విభావరి కార్యక్రమం జరిగింది. తానా ఫౌండేషన్‌కు నిధులసేకరణకోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంగీత దర్శకుడు మణిశర్మ ఆధ్వర్యంలో జరిగిన సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది.

## బోస్టన్‌లో...

హుదుద్ బాధితుల సహాయార్థం ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం (టిఎజిబి)తో కలిసి స్థానిక లిటిల్‌టన్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 'స్వరతరంగిణి' కార్యక్రమానికి తానా ప్రెసిడెంట్ మోహన్ నన్నపనేని హాజరై ఉత్తేజభరితమైన ప్రసంగం చేశారు.

## టెన్నెసీలో...

టెన్నెసీ తెలుగు సంఘం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో మొదటిసారిగా తానా తరపున హాజరైన మోహన్ నన్నపనేనికి మరచిపోలేని స్వాగతం లభించింది.

## సెంట్‌లూయిస్‌లో...

తానా ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని మిస్సోరిలోని బాల్విన్‌లోని గాంధీ సెంటర్‌లో ఫిబ్రవరి 22వ తేదీన మాతృభాష దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సెయింట్ లూయిస్‌లోని తెలుగు భాషాభిమానుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.

## నెబ్రాస్కాలో..

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన తుపాన్‌లో నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు నెబ్రాస్కా తెలుగు సమితి, ఉత్తర అమెరికా తెలుగు సంఘం సంయుక్తంగా నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమంలో తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని పాల్గొన్నారు.

## కొలంబస్‌లో..

కొలంబస్‌లో సెంట్రల్ ఒహాయో తెలుగు సంఘం (టాకో) 30వ వార్షికోత్సవాల వేడుకల్లో తెలుగుదేశం పార్టీ మీడియా కమిటీ చైర్మన్ ఎల్‌వీఎస్‌ఆర్‌కె ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని, తానా కార్యదర్శి సతీష్ వేమనతోపాటు ఇతర నాయకులు కూడా అతిధులుగా హాజరయ్యారు.

## నార్త్ కరోలినాలో...

రాలీ, నార్త్ కరోలినా నగరంలో జరిగిన స్వరతరంగిణి కార్యక్రమానికి తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని, తానా టీమ్ స్క్వేర్ విభాగం (ఈస్ట్) చైర్‌పర్సన్ సురేష్ కాకర్ల హాజరయ్యారు. ట్రయాంగిల్ ఏరియా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గాయనీ గాయకులు దీపు తదితరులు పాడిన



నార్త్ కలోరినాలోని రాలేలో ఓ కార్యక్రమానికి హాజరైన తానా నాయకులు... లావు అంజయ్య చౌదరి, మోహన్ నన్నపనేని, సతీష్ వేమనతో స్థానిక తెలుగు సంఘ నాయకులు




నెబ్రాస్కా తెలుగు సమితి వేడుకల్లో పాల్గొన్న మోహన్‌కు మెమెంటో అందజేస్తున్న చిత్రం



2013లో అలెన్‌టౌన్‌లో జరిగిన దీపావళి వేడుకల్లో మోహన్



మహిళా దినోత్సవ పోస్టర్‌తో మోహన్, రవి పొట్లూరి, దాము గేదెల, రావు యలమంచిలి, లక్ష్మీ దేవినేని తదితరులు



డిట్రాయిట్‌లో జరిగిన తానా 20వ మహాసభల ప్రచారంలో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించిన దృశ్యం



జీడబ్ల్యుటీసీఎస్ 40వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మోహన్ నన్నపనేని, సతీష్ వేమన, సత్యనారాయణ మన్నె, వెంకటరావు మూల్పూరి తదితరులు




ఏప్రిల్ 2014 న్యూజెర్సీలో జరిగిన తానా మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నీనా దావులూరి (మిస్ అమెరికా), శుభవేదుల (అమెరికన్ ఐడల్ సెమీఫైనలిస్ట్), శిరీష బండ్ల, కావ్య మన్యపు (అంతరిక్ష నౌకానిర్మాణం), స్వప్న కాకాని (అలబామా యూనివర్సిటీ స్పీకర్), రమ్య రమణ (కవయిత్రి), ప్రణమ్య సూరి, ప్రణ్మతి సూరి (సంఘ సేవకురాలు)

పాటలు అందరినీ ఎంతగానో అలరించాయి.

## అట్లాంటాలో,,,

అట్లాంటాలో మొదటిసారిగా తానా అట్లాంటా నాయకులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా జరిపారు. స్థానిక పార్క్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తానా నాయకులు, ఇతర ఎన్నారైలు హాజరయ్యారు.

## డిట్రాయిట్‌లో...

డిట్రాయిట్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన పిక్నిక్ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని, తానా మాజీ అధ్యక్షుడు జయరాం కోమటి, నాదెళ్ళ గంగాధర్, ఇతర తానా నాయకులు సుబ్బారావు కొల్లా, లావు అంజయ్య చౌదరి అశోక్‌బాబు కొల్లా పాల్గొన్నారు. .

## తానా, టాంటెక్స్ ఆటల పోటీలు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (టాంటెక్స్), తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) సంయుక్తంగా కబడ్డీ, టెన్నికాయిట్, త్రోబాల్ పోటీలను టాంటెక్స్ స్పోర్ట్స్ ప్రతినిధి వెంకట్ దండ, తానా స్పోర్ట్స్ ప్రతినిధి సాయి లింగ ఆధ్వర్యంలో 2014లో విజయవంతంగా నిర్వహించారు.

## న్యూజెర్సీలో మహిళా దినోత్సవ వేడుకలు (2014)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 2014లో మార్చి 8న న్యూజెర్సీలో తానా ఆధ్వర్యంలో మోహన్ నన్నపనేని కార్యవర్గం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయి. తెలుగు మహిళామణులతోపాటుగా, తెలుగువారి ప్రతిభా పాటవాలను నలుచెరగులా విస్తరింపజేస్తున్న తెలుగు యువ తేజాలను అదే వేదికమీద ఘనంగా సత్కరించడం మరచిపోలేని వేడుకల్లో ఒకటిగా నిలిచింది. నీనా దావులూరి (మిస్ అమెరికా), శుభవేదుల (అమెరికన్ ఐడల్ సెమీ ఫైనలిస్ట్), శిరీష బండ్ల, కావ్య మన్యపు (అంతరిక్ష నౌకా నిర్మాణం), స్వప్న కాకాని (అలబామా యూనివర్సిటీ స్పీకర్), రమ్య రమణ (కవయిత్రి), ప్రణమ్య సూరి, ప్రణ్మతి సూరి (సంఘ సేవకురాలు) అరవింద్ మహంకాళి (నేషనల్ స్పెల్లింగ్ బి ఛాంపియన్ 2013)లాంటి యువతరాన్ని సన్మానించడం తానా చరిత్రలో ఆనందకరమైన సంఘటనల్లో ఒకటిగా నిలిచింది.



ఆలపర్తి పిచ్చయ్య చౌదరి వ్రాసిన జానపదం పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్న డిట్రాయిట్ నాయకులు



రాలేలో జరిగిన తానా స్వరతరంగిణి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు




బోస్టన్‌లో జరిగిన థీమ్ తానా పోటీల్లో గెలిచిన చిన్నారులు, యువతులతో నిర్వాహకులు



డాలస్‌లో జరిగిన శ్రీకృష్ణ శరణం రూపకంలో ఓ దృశ్యం



ఫిలడెల్ఫియాలో జరిగిన దసరా వేడుకల్లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన



సీతారాముల కళ్యాణోత్సవంలో మాట్లాడుతున్న మోహన్ నన్నపనేని

# వైభవంగా భద్రాద్రి రాముని కళ్యాణాలు...

అమెరికా తెలుగు కమ్యూనిటీకి భాషాపరంగా, సామాజికంగా, సాంస్కృతికంగా ఎంతో సేవ చేస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మొదటిసారిగా భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అమెరికా నలుమూలలా జరిపించింది. భద్రాచలంతో ఎంతో అనుబంధం ఉన్న మోహన్ నన్నపనేని తానాకు అధ్యక్షునిగా ఉండటంతో తానే చొరవ తీసుకుని ఈ భద్రాచల సీతారాముల కళ్యాణాన్ని అమెరికా నలుమూలలా జరిపించారు.

డిట్రాయిట్, ఒహాయో, చికాగో, క్లీవ్‌లాండ్, జాక్సన్‌విల్లే, ఫ్లోరిడా, కనెక్టికట్, అల్బనీ, బోస్టన్, అట్లాంటా, చార్లెట్, లాస్ ఏంజెలిస్, శాన్‌హొసె నగరాల్లో ఈ సీతారాముల కళ్యాణాలు వైభవంగా జరిగాయి. భద్రాచలం ప్రధాన అర్చకులు పొడిచేటి సీతారామానుజాచార్యులు, గుడిమెళ్ల మురళీ కృష్ణమా చార్యులు, కోటి రామస్వరూప రాఘవాచార్యులు, కోటి శ్రీమన్నారాయణాచార్యులు, మదన మోహన ఆచార్యులు తదితరులు సంప్రదాయ పద్ధతిలో కళ్యాణాలను వివిధ నగరాల్లో జరిపించారు.



చికాగో సీతారాముల కళ్యాణోత్సవంలో మోహన్‌తో రజనీఆకురాతి, హేమకానూరు తదితరులు

డిట్రాయిట్‌లోని నోవి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో 2014 శనివారం ఆగస్టు 9వ తేదీన తొలి భద్రాచల సీతారాముల కళ్యాణం జరిగింది. ఆగస్టు 10వ తేదీన ఒహాయోలోని కొలంబస్‌లో ఉన్న భారతీయ హిందూ టెంపుల్‌లో రెండవ సీతారాముల కళ్యాణం జరిగింది. చికాగోలో ఆగస్టు 16వ తేదీన లెమాంట్‌లోని హిందూ టెంపుల్ ఆఫ్ గ్రేటర్ చికాగోలో మూడవ కళ్యాణ మహోత్సవం జరిగింది. తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరై స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. క్లీవ్‌లాండ్‌లో ఆగస్టు 17వ తేదీన నాలుగవ భద్రాచల సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. ఓర్లాండోలోని హిందూ టెంపుల్ ఆడిటోరియంలో ఆగస్టు 24న ఐదవ భద్రాచల సీతారాముల కళ్యాణాన్ని కన్నులారా జరిపించారు. కనెక్టికట్‌లోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఆగస్టు 30వ తేదీన 6వ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిగింది. ఆల్బనీలోని ఆల్బనీ హిందూ టెంపుల్‌లో ఆగస్టు 31వ తేదీన జరిగిన భద్రాచల సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు ఎంతోమంది భక్తులు తరలి వచ్చారు. తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని ఈ వేడుకకు హాజరయ్యారు. బోస్టన్‌లోని శ్రీ స్వామినారాయణ్ టెంపుల్‌లో సెప్టెంబర్ 1వ తేదీన భారీ ఏర్పాట్లతో సీతాకళ్యాణ మహోత్సవాన్ని జరిపారు. ఛార్లెట్ నగరంలో సెప్టెంబర్ 7వ తేదీన జరిగిన సీతారాముల కళ్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హిందూ సెంటర్ ఆఫ్ ఛార్లెట్ ఆడిటోరియంలో జరిగిన ఈ కళ్యాణ వేడుకకు దాదాపు 500 మంది సంప్రదాయ వస్త్రధారణతో హాజరై



స్వామికి సాంద్రాయ స్వాగతాన్ని పలుకుతున్న దృశ్యం

సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు. అట్లాంటాలో సెప్టెంబర్ 6వ తేదీన నార్త్‌క్రాస్ హైస్కూల్‌లో జరిగిన భద్రాచల సీతారాముల కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. లాస్ ఏంజెలిస్‌లో సెప్టెంబర్ 13వ తేదీన రివర్‌సైడ్‌లోని లక్ష్మీనారాయణ మందిర్‌లో సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా జరిపారు, సన్నివేల్‌లోని సన్నివేల్ హిందూ టెంపుల్‌లో సీతారాముల కళ్యాణాన్ని సెప్టెంబర్ 14వ తేదీన ఘనంగా జరపడం ఎంతోమంది ఈ వేడుకలను తిలకించడం జరిగింది.



నోవిలో జరిగిన కళ్యాణోత్సవంలో సాంప్రదాయ పద్ధతిలో వస్త్రాలను, మాలలను తీసుకొస్తున్న భక్తులు



క్లివ్‌ల్యాండ్‌లో జరిగిన కళ్యాణోత్సవంలో పాల్గొన్న కన్వీనర్ చెన్నూరి వెంకట సుబ్బారావు తదితరులు

# సీతారాముల కళ్యాణోత్సవ దృశ్యమాలిక



సీతారాముల కళ్యాణాన్ని అమెరికాలో జరిపించేందుకు భద్రాచలం నుంచి వచ్చిన అర్చకులు పొడిచేటి సీతారామానుజాచార్యులు, గుడిమెళ్ల మురళీ కృష్ణమా చార్యులు, కోటి రామస్వరూప రాఘవాచార్యులు, కోటి శ్రీమన్నారాయణాచార్యులు, మదన మోహన ఆచార్యులు



కళ్యాణోత్సవాలకోసం ప్రత్యేకంగా భద్రాచలం నుంచి తెప్పించిన శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ విగ్రహాలు



శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని జరిపిస్తున్న చిత్రం



కళ్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు...




భక్తులకు దర్శనమిస్తున్న సీతారామలక్ష్మణులు



అట్లాంటాలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మధు తాతా, అంజయ్య చౌదరి లావు తదితరులు

# సీతారాముల కళ్యాణోత్సవ దృశ్యమాలిక



ఆల్బనీలో పాల్గొన్న భక్తులు



సన్నివేల్‌లో జరిగిన కళ్యాణానికి వచ్చిన భక్తులు



అట్లాంటాలో జరిగిన సీతారాముల కళ్యాణం తరువాత
స్వామివార్లకు మంగళహారతులు ఇస్తున్న మహిళలు




ఛార్లెట్‌లో సీతారాముల కళ్యాణానికి పూలమాలలను
తయారు చేస్తున్న మహిళలు



ఓర్లాండోలో జరిగిన కళ్యాణోత్సవంలో భక్తి పారవశ్యంతో
సీతారాముల కళ్యాణాన్ని జరిపించిన దృశ్యం




# డిట్రాయిట్‌లో తానా 20వ పండుగ




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రతి రెండేళ్ళకోమారు కాన్ఫరెన్స్‌ను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈసారి డిట్రాయిట్‌లో తానా 20వ మహాసభలను ఏర్పాటు చేశారు. మోహన్ నన్నపనేని అధ్యక్షతన జరుగుతున్న ఈ మహాసభలకు ఏర్పాట్లు ముమ్మరంగా జరిగాయి. కాన్ఫరెన్స్ తేదీలను ప్రకటించిన నాటి నుంచి ఈ మహాసభలకోసం తానా నాయకులు అనేక సమావేశాలను, కార్యక్రమాలను అమెరికా నలుమూలలా నిర్వహించారు. డిట్రాయిట్‌లోని కోబో సెంటర్‌లో నిర్వహించే ఈ మహాసభలకోసం తానా వివిధ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ మహాసభలకు కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న నాదెళ్ళ గంగాధర్, ప్రెసిడెంట్ మోహన్ నన్నపనేని కార్యక్రమాల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. శ్రీనివాస్ గోగినేని సెక్రటరీగా, నిరంజన్ శృంగవరపు ట్రెజరర్‌గా వ్యవహరిస్తున్నారు.

ఈ కాన్ఫరెన్స్‌లో మొదటిసారిగా వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తూ ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి హనుమయ్య బండ్ల చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు.. శ్రీనివాస్ దావులూరి, చెంచురెడ్డి తాడి కో చైర్‌లుగా వ్యవహరించారు.. అలూమ్ని కమిటీకి వెంకటేష్ బాబు వడ్లమూడి చైర్‌పర్సన్‌గా, రాధిక మున్నగి కో చైర్‌గా వ్యవహరించారు.. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ కమిటీకి ఉజ్వల బండి చైర్ పర్సన్‌గా అను అట్లూరి కో చైర్‌గా, ఎవి లైటింగ్ కమిటీకి వెంకట్ ఎన్ పరుచూరి చైర్‌పర్సన్‌గా, వీరు ఉప్పల, సుధీర్ బచు కో చైర్‌పర్సన్‌లుగా వ్యవహరించారు.. బాంక్వెట్ కమిటీకి రమేష్ పెద్దేటి చైర్‌పర్సన్‌గా, రాణి అల్లూరి, అజయ్ కలి కో చైర్‌లుగా, సిఎంఇ కమిటీకి కిరణ్మయి సూరపనేని చైర్‌పర్సన్‌గా, హర్షవర్ధన్ రెడ్డి కో చైర్‌గా వ్యవహరించారు.. కమాండ్ అండ్ కంట్రోల్ కమిటీకి శ్రీకాంత్ చావ, కార్పొరేట్ స్పాన్సర్ కమిటీకి సురేష్ దిల్లీ చైర్‌పర్సన్‌గా, వెంకట్



మహాసభల వెబ్‌సైట్‌ను ఆవిష్కరిస్తున్న చిత్రం

ఎక్కా, జగదీష్ ప్రబల, ప్రసాద్ బీసాబత్తుని కో చైర్‌లుగా వ్యవహరించారు.. కల్చరల్ కమిటీకి లీలా ప్రసాద్ పమిడిముక్కల చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు.. ధీమ్‌తానా కమిటీకి మనోరమ గొండి చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు.. డెకరేషన్ కమిటీకి శ్రీవాణి కోనేరు, డోనర్ రిలేషన్స్ కమిటీకి సతీష్ మందలప్ప చైర్‌పర్సన్‌లుగా ఉన్నారు. ఎగ్జిబిట్స్ కమర్షియల్ కమిటీకి వాణినాథ్ ఉప్పలపాటి చైర్‌పర్సన్‌గా, ప్రవీణ్ జెట్టుపాటి కో చైర్‌గా వ్యవహరించారు.. ఫైనాన్స్-కాంట్రాక్ట్స్ కమిటీకి శ్రీనివాస్ కోనేరు చైర్‌పర్సన్‌గా, ఫుడ్ కమిటీ నరహరి కొడాలి చైర్‌పర్సన్‌గా, ఫండ్ రైజింగ్ కమిటీకి సురేష్ పుట్టగుట్ట చైర్‌పర్సన్‌గా ఉన్నారు. గేమ్స్, స్పోర్ట్స్ కమిటీకి విజయ్ రావు తూమ్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు.. హాల్స్ మేనేజ్‌మెంట్ కమిటీకి చలపతి కోడూరు, హాస్పిటాలిటీ-గెస్ట్ కో ఆర్డినేషన్ కమిటీకి దంతేశ్వరరావు చల్లా, హెూటల్స్ - అకామడేషన్ కమిటీకి వంశీ ఇనపురి, ఇమ్మిగ్రేషన్ ఫోరమ్‌కు రాజ్ గద్దం, ఇన్‌ఫో డెస్క్ కమిటీకి మురళి కొడాలి, ఇనాగురల్ కమిటీకి సంధ్యశ్రీ ఆత్మకూరి, ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిటీకి శ్రీకాంత్ గోగినేని, కిడ్స్ కమిటీకి శోభా దెందులూరి, లిటరరీ కమిటీకి రాఘవేంద్ర చౌదరి, మెట్రిమోనియల్ కమిటీకి పద్మసనం, మీడియా - ఎలక్ట్రానిక్ కమిటీకి సునీల్ పాంత్రా చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ప్యానల్ డిస్కషన్స్ కమిటీకి శ్రీనివాస్ గోగినేని, ఫోటో-వీడియో కమిటీకి కోటి కన్నెగంటి, పొలిటికల్‌ఫోరం కమిటీకి ముద్దు కె కడియాల, పొలిటికల్ ఇన్విటేషన్ యుఎస్ కమిటీకి రవి యలమంచి, ప్రోగ్రామ్స్ అండ్ ఈవెంట్స్ కమిటీకి రవి చెరుకూరి, పబ్లిసిటీ, పిఆర్,మీడియా కమిటీకి శ్రీనివాస్ సజ్జ చైర్‌పర్సన్‌లుగా వ్యవహరించారు.. రిజిస్ట్రేషన్స్ కమిటీకి రఘు రావిపాటి, సెక్యూరిటీ




మహాసభలకు హాజరవుతున్న ప్రముఖులు




మహాసభల్లో అలరించనున్న సినిమా కళాకారులు

కమిటీకి మహీధర్ రెడ్డి, సైట్ సీయింగ్ కమిటీకి వేణు దందమూడి, సావనీర్ కమిటీకి నారాయణ స్వామి శంకగిరి, సావనీర్ యాడ్స్ కమిటీకి వేణు సూరపరాజు, స్పిట్చువల్ కమిటీకి ప్రసాద్ రావిపాటి, ట్రాన్స్‌పోర్టేషన్ కమిటీకి వెంకటరమణ కొంగర, వెన్యూ కమిటీకి శ్రీరామ్ యార్లగడ్డ, వలంటీర్ కమిటీకి శివ పోలవరపు, వెబ్ కమిటీకి ప్రకాశ్ రాజు, ఉమెన్స్ ఫోరం కమిటీకి పద్మజ నందిగామ, యూత్ ఫోరం కమిటీకి యామిని మద చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు..

## మహాసభలకోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఆవిష్కరణ

20వ తానా మహాసభలను పురస్కరించుకుని డిట్రాయిట్‌లో ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. డిట్రాయిట్ పరిసరంలోని ఫార్మింగ్‌టన్ హిల్స్ నగరంలో ఈ కార్యక్రమం జరిగింది. తానా 2015 పేరుతో ఉన్న ఈ వెబ్‌సైట్‌లో మహాసభల విశేషాలను ఎప్పటికప్పుడు తెలియజేసేలా రూపొందించారు. వివిధ కమిటీల అధ్యక్షులు, తానా సభ్యుల సమక్షంలో మోహన్ నన్నపనేని, మహాసభల కన్వీనర్ నాదెళ్ళ గంగాధర్ ఆవిష్కరించారు.



డిట్రాయిట్‌లో మహాసభల ప్రచార కార్యక్రమం నిర్వహించినప్పుడు మాట్లాడుతున్న మోహన్ నన్నపనేని, గంగాధర్ నాదెళ్ళ, బండ్ల హనుమయ్య, సతీష్ వేమన, జోగేశ్వరరావు పెద్దిబోయిన, శ్రీనివాస్ గోరినేని తదితరులు

# మహాసభల ప్రచారం

## డిట్రాయిట్‌లో

డిట్రాయిట్‌లో మహాసభలను పురస్కరించుకుని తానా నాయకులు మోహన్ నన్నపనేని ఆధ్వర్యంలో వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. డిట్రాయిట్‌లో తొలుత ప్రచార కార్యక్రమం జరిగింది. స్థానిక సెయింట్‌తోమా హాలులో జరిగిన ఈ ప్రచార కార్యక్రమానికి 600 మందికిపైగా తానా అభిమానులు హాజరై దాదాపు 1.6 మిలియన్ల డాలర్ల విరాళాలను అందించారు. ఇంతకుముందు అమెరికాలో ఏ తెలుగు సంఘం ఒక్కరోజులో ఇంత మొత్తం విరాళాలను సేకరించలేదు. తానా చరిత్రలోనేకాదు, తెలుగు సంఘాల చరిత్రలోనే ఇది రికార్డు.

## డాలస్, హ్యూస్టన్‌లలో...

డాలస్, హ్యూస్టన్‌లలో ఫిబ్రవరి 21, 22 తేదీల్లో తేదీన మహాసభల ప్రచార కార్యక్రమం జరిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా మహాసభల నిర్వహణకు దాదాపు 2 లక్షల 60వేల డాలర్లను దాతలు విరాళాలుగా ఇచ్చారు. డాలస్, అస్టిన్, హ్యూస్టన్ పరిసర ప్రాంతాల నంచి దాదాపు 300 మందికిపైగా తానా అభిమానులు హాజరయ్యారు. తానా సమావేశాలు జరగని నగరంలో మహాసభల నిమిత్తం ఇంత పెద్దమొత్తాన్ని సేకరించడం ఇదే ప్రథమం.

## చికాగోలో

మోహన్ నన్నపనేని ఆధ్వర్యంలో చికాగోలో మహాసభల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 500 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇల్లినాయిలోని మారియట్ నాపర్‌విల్లెలో జరిగిన ఈ



చికాగోలో జరిగిన మహాసభల ప్రచారంలో పాల్గొన్న మోహన్ నన్నపనేని, జంపాల చౌదరి, సతీశ్ వేమన, గంగాధర్ నాదేళ్ల, జయరామ్ కోమటి, మధు తాతా, యుగంధర్ యడ్లపాటి




సెయింట్ లూయిస్‌లో జరిగిన మహాసభల ప్రచారంలో మాట్లాడుతున్న జంపాల చౌదరి, వేదికపై నాదేళ్ల గంగాధర్ తదితరులు

కార్యక్రమంలో దాదాపు 1,60,000 డాలర్లను విరాళంగా అందించారు.

## మినియాపొలిస్‌లో...

మహాసభలను పురస్కరించుకుని తానా నాయకులు మినియా పొలిస్‌కు వచ్చినప్పుడు ఇక్కడ ఉన్న తెలుగువారు దాదాపు 50వేల డాలర్లను విరాళంగా అందించారు.

## సెయింట్ లూయిస్‌లో

మహాసభల ప్రచార కార్యక్రమంలో భాగంగా సెయింట్ లూయిస్‌లో జరిపిన ప్రచార కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దాదాపు 70వేలకుపైగా డాలర్లు విరాళాలుగా వసూలయ్యాయి. ఇలా వివిధ నగరాల్లో తానా మహాసభల సన్నాహాక ప్రచార కార్యక్రమాలను ఘనంగా జరిపారు.



మినియాపొలిస్ మహాసభల ప్రచారంలో పాల్గొన్న మోహన్ నన్నపనేని, జంపాల చౌదరి, గంగాధర్ నాదేళ్ల, జయరామ్ కోమటి, సతీశ్ వేమన, మధు తాతా, మినియాపొలిస్ తెలుగు ప్రముఖులు




డాలస్‌లో జరిగిన మహాసభల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మోహన్ నన్నపనేని, గంగాధర్ నాదెళ్ళ, ప్రసాద్ తోటకూర, మురళీ వెన్నం, చలపతి కొండ్రకుంట, మంజులత కన్నెగంటి, రాజేష్ అడుసుమిల్లి తదితరులు



హ్యూస్టన్‌లో జరిగిన మహాసభల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మోహన్ నన్నపనేని, మధుతాతా, సతీష్ వేమన, మురళీ వెన్నం, శారద ఆకునూరి, రజనీ ఆకురాతి తదితరులు




చికాగోలో థీమ్‌తానా పోటీలను ప్రారంభించిన యుగంధర్ ఎడ్లపాటి, చిత్రంలో రజని అకురాతి తదితరులు ఉన్న దృశ్యం

# థీమ్ తానా - 2015

## మిన్నెసోటాతో ప్రారంభం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 20వ మహాసభలను పురస్కరించుకుని థీమ్ తానా పోటీలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మిన్నెసోటా రాష్ట్రంతో ఈ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సింగింగ్, డ్యాన్సింగ్ విభాగాలతోపాటు ఈసారి ప్రత్యేకంగా మిస్ టీన్, మిస్ అమెరికా, మిసెస్ అమెరికా విభాగాల్లో ఈ పోటీలు జరిగాయి.

మిన్నెసోటాలోని హిందూమందిర్ నాథ్ ఆడిటోరియంలో ఏప్రిల్ 12న థీమ్ తానా పోటీలను తొలుత నిర్వహించారు. మిన్నెసోటా కో ఆర్డినేటర్, తానా బోర్డు డైరెక్టర్ సాగర్ మలిసెట్టి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. డాక్టర్, డాష్ అండ్ సౌభాగ్య వెంకటాపురం ప్రారంభించిన ఈ పోటీల్లో దాదాపు 200 మంది పాల్గొని వివిధ విభాగాల్లో పోటీపడ్డారు. సోలో సింగింగ్, గ్రూపు సింగింగ్, గ్రూపు డ్యాన్స్ విభాగాల్లో చాలామంది తమ ప్రతిభను కనబరిచారు.



మిన్నెసోటాలోని థీమ్‌తానా పోటీల్లో భాగంగా నిర్వహించిన మిస్ టీన్, మిస్ తానా, మిసెస్ తానా పోటీల్లో విజేతలుగా నిలిచినవారికి కిరీటాలను బహూకరిస్తున్న దృశ్యం




డాలస్‌లో జరిగిన థీమ్‌తానా పోటీల్లో పాల్గొన్నవారితో టాంటెక్స్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి ఊరిమిండి, మురళీ వెన్నం,జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం తదితరులు

అందాల పోటీలను కూడా జరిపారు. మిస్ టీన్, మిస్ అమెరికా, మిసెస్ అమెరికా విభాగాల్లో దాదాపు 30 మంది యువతులు పోటీపడ్డారు. తెలుగు సంస్కృతిని, అమెరికా సంస్కృతిని మేళవిస్తూ వారు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మిస్ సౌత్ ఏసియా త్రిష గూడూరు ఈ పోటీలకు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. మిస్ టీన్ తానా విభాగంలో శ్రీకళ్యాణి ఆకురాతి, మిస్ తానా విభాగంలో అనీష ధరణి ప్రగడ, మిసెస్ తానా విభాగంలో శాంతి కందికొండ విజేతలుగా నిలిచారు.

## డాలస్‌లో...

డాలస్ నగరంలో ఏప్రిల్ 25వ తేదీన థీమ్ తానా వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. తానా ప్రాంతీయ నాయకుడు రాజేశ్ అడుసుమిల్లి అందరికీ స్వాగతం పలింకారు. దాదాపు 8 గంటలపాటు జరిగిన ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా ప్రతిభావంతులు సంగీతం, నృత్యం మిస్ తానా, మిస్టర్ తానా వంటి వివిధ విభాగాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జానపదం సబ్ జూనియర్ సంగీత విభాగంలో సాయి తన్మయి ఎయ్మని ప్రధమ బహుమతి, జానపదం జూనియర్ విభాగంలో జూనియర్ విభాగంలో ప్రగ్య బ్రహ్మదేవర ప్రధమ బహుమతి , కృతి చంకుర శ్రీయ వసకర్ల ద్వితీయ బహుమతి, వేదా రామారావు తృతీయ బహుమతులు గెలుచుకున్నారు.. సీనియర్ విభాగంలో అఖిల్ ములుకుట్ల ప్రధమ బహుమతిని గెలుచుకున్నారు. సాయి తన్మయి ఎయ్యున్ని, అభిరాం తాడేపల్లి ప్రధమ స్థానంలో, అశ్విన్ కుందేటి ద్వితీయ స్థానంలో మైత్రేయి అబ్బూరి ప్రధమ స్థానంలో గెలుపొందారు.

సాంస్కృతిక నృత్య విభాగంలో సంహిత బండారు శ్రీరాగిని ఘంటసాల మొదటి స్థానంలో, సన్నిది ఉదయగిరి, ప్రతిక ఇందూర్ ద్వితీయ స్థానాలు సొంతం చేసుకున్నారు. సీనియర్ నృత్య విభాగంలో సుమన్ వడ్లమాని, వైష్ణవి యలమరేడ్డి, శోభిత పొచిరాజు, సల్పిత పోచిరాజు ప్రధమ స్థానంలో, యశస్వి పిండి సంప్రీతి బింగి ద్వితీయ స్థానాలలో గెలుపొందారు. జూనియర్ విభాగంలో శ్రీయ వస్కర్ల, ప్రతిక శ్రీ తోటకూర, అవని, సిద్ధ ఎల్వేస్వపు సోనిక పొద్దుటూరి, శ్రీయ తెలకలప్లి విజేతలుగా నిలిచారు. సబ్ జూనియర్ విభాగంలో మానవి కొంగర, శబ్బ మోదుగు, రిషిక తోట, ఇషిత రత్నాకరం, సంవి గంగాధర, శ్రీయ కాజా మరియు ధాత్రి తాడిమేటి విజేతలుగా నిలిచారు.

అనంతరం జరిగిన మిస్ తానా పోటీలలో నర్తన కలువగుంట ప్రధమ స్థానంలో మినాలి నేమని ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే మిస్టర్ తానా విభాగంలో పద్యశ్రీ తోట, వినీల కనకమేడల ప్రధమ ద్వితీయ విజేతలుగా నిలిచారు.

## న్యూజెర్సీలో...

న్యూ జెర్సీ నగరంలో మే 3వ తేదీన తానా ఆధ్వర్యంలో థీమ్ - తానా వేడుకలు జరిగాయి. స్థానిక నారాయణ స్వామి మందిరంలో ఈ వేడుకల్లో తానా మధ్య అంట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి రవి పొట్లూరి స్వాగతోపన్యాసం చేసి పోటీలను ప్రారంభించారు. సంగీత నృత్య విభాగంలో జరిగిన పోటీలను మంజు భార్గవ, దాము గదెల సమన్వయ పర్చగా, ఈ విభాగానికి వ్యాఖ్యాతగా అపర్ణ వగవల వ్యవహించారు.




న్యూజెర్సీలో జరిగిన అందాల పోటీల్లో పాల్గొన్న యువతులు...విజేతలు

కర్ణాటక సంగీతం సబ్ జూనియర్ విభాగంలో శ్రీక హరికృష్ణ ప్రథమ బహుమతి గెలుపొందగా, జూనియర్ విభాగంలో ఆషా ఏలూరి ప్రథమ బహుమతి, ఆదిత్య గుంటూరి ద్వితియ బహుమతి, వైష్టవి పిట్ట తృతియ బహుమతులు గెలుచుకున్నారు. సీనియర్ విభాగంలో శృతి నండూరి ప్రథమ బహుమతిని ప్రియ భార్గవ ద్వితియ బహుమతి గెలుచుకున్నారు. సంప్రదాయం నృత్యం సబ్ జూనియర్ విభాగంలో సాయి తన్మయి ఎయ్యున్ని, జూనియర్ విభాగంలో అభిరాం తాడేపల్లి ప్రథమ బహుమతులను గెలుచుకున్నారు. అశ్విన్ కుందేటి ద్వితియ బహుమతి గెలుచుకున్నారు. సీనియర్ విభాగంలో మైత్రేయి అబ్యూరి ప్రథమ బహుమతి గెలుపొందారు. సినిమా,జపద సంగీతంలో సబ్ జూనియర్ విభాగంలో శ్రావ్య ప్రథమ బహుమతి గెలుపొందగా, జూనియర్ విభాగంలో కావ్య బొర్రా ప్రథమ బహుమతిని, ఆషా ఏలూరి ద్వితియ బహుమతిని, ఆదిత్య గుంటూరి తృతీయ బహుమతులు గెలుపొందారు. సీనియర్ విభాగంలో శృతి నండూరి ప్రథమ, బ్రాహ్మిణి వనమా ద్వితియా బహుమతులు గెలుచుకున్నారు. శాస్త్రీయ నృత్యం సబ్ జూనియర్ విభాగంలో అనూష వక్కల గడ్డ, సామిత పొక్కునూరి సంయుక్త ప్రథమ బహుమతిని గెలుపొందగా, సవీన, మౌక్తిక సంయుక్త ద్వితియ బహుమతి గెలుపొందారు. జూనియర్ విభాగంలో శాన్వి కునిపెట్టి, శ్రావణి వేదగరి సంయుక్త



కొలంబస్‌లో జరిగిన థీమ్ తానా పోటీలకు హాజరైన మోహన్ నన్నపనేనితో రవి సామినేని, జోగేశ్వరరావు పెద్దిబోయిన, సునీల్ పాంత్రా తదితరులు

ప్రథమ బహుమతిని, అరుహి వక్కలగడ్డ, ఆర్తి విజయకుమార్ ద్వితీయ బహుమతిని, శరణ్య మేఘన, విహితి, లాస్య తరిక, ఆషా తృతీయ బహుమతులు గెలుపొందారు. సీనియర్ విభాగంలో సింధు బిల్లకంటి, కీర్తి అడుసుమిల్లి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. అనంతరం మిస్ టీన్ తానా, మిస్ తానా, మిసెస్ తానా విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో మిస్ టీన్ తానాగా పూజ నంధ్యాల, ఫస్ట్ రన్నరప్‌గా రిమి పెద్ది, సెకండ్ రన్నరప్‌గా ఐశ్వర్య మదంబి నిలిచారు. మిసెస్ తానా విభాగంలో శ్రావణి మచ్చ మిసెస్ తానా కిరీటాన్ని కైవసం చేసుకోగా, సంధ్య యార్లగడ్డ రన్నరప్‌గా నిలిచారు.

## కొలంబస్‌లో..




కొలంబస్‌లో జరిగిన థీమ్ తానా కార్యక్రమంలో ఓ ప్రదర్శన



కొలంబస్‌లో జరిగిన థీమ్ తానా కార్యక్రమంలో
కచేరి చేస్తున్న బాలుడు



బోస్టన్‌లో థీమ్‌తానా పోటీల విజేతలకు బహూమతులు
అందజేస్తున్న యువ కథానాయకుడు నిఖిల్ సిద్ధార్థ

కొలంబస్‌లో హేస్టింగ్స్ మిడిల్ స్కూల్ ఆడిటోరియంలో ధీంతానా పోటీలు జరిగాయి. పోటీల్లో 120 మంది పాల్గొన్నారు. సంగీత విభాగానికి న్యాయ నిర్ణేతలుగా రాజేశ్వరి, గోపాల్, సీతాలక్ష్మి, శ్రీరామ్ శఠగోపన్, సినిమా, జానపద నృత్యం పోటీలకు సుధా ఆకెళ్ల, శ్రీరామ్ దుర్వాసుల, లలిత గొడవర్తి, శాస్త్రీయ నృతం పోటీలకు మాధవీ సుధీర్, వర్ధిని పత్తిపాటి, జయంతి సేన్ అందాల పోటీలకు గీతా విద్దం, స్మితా రెడ్డి, రాధికా గడ్డంలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు టాకో కార్యవర్గం అధ్యక్షులు రవి సామినేని బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తానా అధ్యక్షులు మోహన్ నన్నపనేనిని ఘనంగా సత్కరించారు.

## బోస్టన్‌లో...

బోస్టన్‌లో నిర్వహించిన ధీమ్ తానా పోటీల్లో వంద మందికిపైగా ప్రతిభావంతులైన చిన్నారులు, ముగ్ధమోహనంగా ముస్తాబయిన యువతులు, వయసు శరీరానికేగాని మనసుకి కాదు సై అంటూ ముందుకు వచ్చిన మహిళలు ఎంతో సరదాగా పాలుపంచుకుని, ఆహుతులకు ఆహ్లాదాన్ని పంచారు. ఈ కార్యక్రమంలో సంగీత నాటక విభాగాలకు ప్రయోక్తగా ఉమా ఏలూరి, అందాల పోటీలకు ప్రయోక్తలుగా నాగశ్రీ చక్క, కుమారి రాగ కిన్నెర బాధ్యత వహించారు. సంగీత పోటీలకు న్యాయనిర్ణేతలుగా పేరెన్నికగల విద్యాంసులు, రాధిక దీక్షిత్, శ్రీకాంత్ గోమట్టం, రాజన్ నారాయణన్‌లు వ్యవహరించారు. నాట్య మరియు అందాల

పోటీలలో విజేతలను ప్రపంచానికి త్రిమూర్తులుగా పేర్కొంటున్న జై కిషన్, దీపా జేకబ్, రుచిక అరోర నిర్ణయించారు.

## డిట్రాయిట్‌లో..

డిట్రాయిట్ నగరంలో తానా నిర్వహించిన ఈ సంవత్సర ఆఖరి "ధీమ్ తానా" సంస్కృతిక, గాన పోటీలు స్థానిక ఫార్మింగ్టన్ సెయింట్ థోమ చర్చిలో జరిగాయి. తానా మహాసభల సెక్రటరీ శ్రీనివాస్ గోగినేని, తానా రీజినల్ కో ఆర్డినేటర్ జోగేశ్వరరావు పెద్దిబోయిన, తానా సభల కోశాధికారి నిరంజన్ శ్రుంగవరపు, ధిం తానా కమిటీ చైర్ పర్సన్ మనోరమ గొంధి, ధిం తానా కో చైర్స్ విజయ బాస్కర్ పల్లెర్ల, మహి బొల్లవరం, ఎలక్ట్రానిక్ మీడియా



డిట్రాయిట్‌లో ధీమ్‌తానా అందాల పోటీల్లో విజేతలు

చైర్మన్ సునీల్ పంత్రా, కామరాజు వాడ్రేవు, శ్రీనివాస్ చిత్తలూరి, పద్మ లంక, దీప్తి మిక్కిలినేని, శ్రీదేవి మానేపల్లి, అనిత బొమ్మనవేని, భారతి అయిత, శశి వడ్లపూడి ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో 150 మందికిపైగా పాల్గొన్నారు.

సబ్ జూనియర్ కర్ణాటక సంగీత పోటీలలో అర్జున్ మన్యెం ప్రథమ బహుమతిని, నేహ బొల్లవరం ద్వితీయ బహుమతిని, శ్రుతి అద్దురి తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. జూనియర్ విభాగంలో హారిక కర్లపాటి ప్రథమ బహుమతి, సుజిత్ చెరకూరి ద్వితీయ బహుమతి, సుమేధ వడ్లపూడి, సాకేత్ బొడ్డపాటి తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. అలాగే సీనియర్ విభాగంలో శ్రావ్య మల్లజోస్యుల ప్రథమ బహుమతిని, శివాని కొండగుంట ద్వితీయ బహుమతిని, అనీష మంత్రిప్రగడ తృతీయ బహుమతిని




వాషింగ్టన్ డిసిలో నిర్వహించిన అందాల పోటీల్లో మిస్ తానాగా మోనిషా, మిసెస్ తానాగా నీనా పెద్దింటి, టీన్ తానాగా వసంతి రత్నాకరం

గెలుచుకున్నారు.

సినీ పాటల పోటిలలో సబ్ జూనియర్ విభాగంలో ధృతి తాడిమల్ల ప్రథమ బహుమతిని, కిశోరే పిన్నమనేని ద్వితీయ బహుమతిని, హంస గొంది తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. అలాగే జూనియర్ విభాగంలో విక్షిత పల్లెర్ల మొదటి బహుమతిని, సుమేధ వడ్లపూడి ద్వితీయ బహుమతిని, హారిక కర్లపాటి తృతీయ బహుమతిని గెలుపొందారు. సీనియర్ విభాగంలో శ్రీచందన అనుమోలు ప్రథమ స్థానంలో, సాహితి ఆకసపు ద్వితీయ స్థానంలో




చికాగోలో జరిగిన పాటల పోటీల్లో విజేతలుగా నిలచిన చిన్నారులతో జంపాల చౌదరి, రజని ఆకురాతి



థీమ్ తానా పోటీల్లో భాగంగా న్యూజెర్సీకి వచ్చిన మోహన్ నన్నపనేని, సతీశ్ వేమనతో మంజు భార్గవి, దాము గేదెల, రావు యలమంచిలి, విద్యాధర్ గారపాటి తదితరులు

అనీష మంత్రిప్రగడ తృతీయ స్థానంలో గెలుపొందారు.

సాంప్రదాయక నృత్య విభాగంలో జూనియర్ కేటగిరిలో పరాశర్ ఆత్మకూరి, శ్రీ దీక్షిత ఆత్మకూరి మొదటి స్థానంలో, అమూల్య వంకాయలపాటి, మయుహ కలువ, సంహిత బొల్లిసెట్టి ద్వితీయ స్థానాలు సొంతం చేసుకున్నారు. అలాగే విక్షిత పల్లెర్ల, అపూర్వ బొమ్మనవేని, శ్రియ వల్లపరెడ్డి తృతీయ స్థానాలలో విజయం సాధించారు.

సీనియర్ నృత్య విభాగంలో సాహితి ఆకసపు, మధుమీత సనం, అంచిత సనం, పోషిత బంధరుపల్లి, రమ్య మరంరాజు, లహరి వితల, శ్రావని బొండాడ, శేయ బలుసు ప్రథమ స్థానంలో, అనుసరి యనుముల, మధురిమ యెర్ర, వర్ష నమ, హ్రిషిక గోగినేని, దివ్య గుమ్మడవెల్లి, హర్షిత కున ద్వితీయ స్థానాలు, సాయి వైష్ణవి దేనువుకొండ, కృతి జలిగామ తృతీయ స్థానాలలో విజయం సాధించారు.

## వాషింగ్టన్ డిసిలో...

వాషింగ్టన్ డీసిలో జరిగిన థీమ్ తానా పోటీలకు ఎంతోమంది హాజరై తమ ప్రావీణ్యాన్ని పరీక్షించుకున్నారు. గాన పోటీలతోపాటు అందాల పోటీలను కూడా నిర్వహించారు. అందాల పోటీల్లో మిస్ తానాగా మోనిషా, మిసెస్ తానాగా నీనా పెద్దింటి, టీన్ తానాగా వసంతి రత్నాకరం నిలిచారు.

## చికాగోలో..

చికాగోలో జరిగిన థీమ్ తానా పోటీల్లో శాస్త్రీయ గాన విభాగంలో సబ్ జూనియర్ క్యాటగిరికి సంబంధించి సమన్విత కలిగొట్ల మొదటి విజేతగా నిలిచారు. నిశాలి ముసునూరికి 2వ బహూమతి లభించింది. జూనియర్ కేటగిరికి సంబంధించి వర్షిణి బాబర్స్ విజేతగా నిలిచారు. రెండవ బహూమతిని నివాలి ముసునూరి అందుకున్నారు. సీనియర్ కేటగిరిలో మాధురి హరికి ప్రథమ బహూమతి, వైష్ణవి బాబర్స్‌కు రెండవ బహుమతి లభించింది. సినిమా, జానపద పోటీలకు సంబంధించి సబ్ జూనియర్ కేటగిరిలో నిశాలి ముసునూరి విజేతగా నిలిచారు. 2వ బహూమతిని సమన్విత కలిగొట్ల గెలుచుకున్నారు. జూనియర్ కేటగిరీలో నిఖిత ముసునూరి విన్నర్‌గా, నివాళి ముసునూరి రెండవ విజేతగా నిలిచారు. సీనియర్ కేటగిరిలో శ్రుతి జయంతి, శ్రేయ అద్దంకి ఇద్దరికీ ప్రథమ బహూమతి వచ్చింది. వైష్ణవి బాబర్స్‌కు 2వ బహూమతి లభించింది. క్లాసికల్ డ్యాన్స్ విభాగంలో జూనియర్ కేటగిరిలో నిఖిత ముసునూరి, నివాళి ముసునూరిలకు మొదటి బహూమతి, సంజన సుంకర, నిత్యా కవులూరికి 2వ బహూమతి లభించింది. జానపద, సినిమా పాటలకు సంబంధించి జూనియర్ విభాగంలో మేఘన సజ్జ, శివాని అడవికి మొదటి బహూమతి లభించింది. మిస్ టీన్ విన్నర్‌గా మైత్రీ అద్దంకి, మిస్ తానాగా తేజస్వి దిట్టకవి, రన్నరప్‌గా స్ఫూర్తి చేరికొండ, మిసెస్ తానా పోటీల్లో చాందిని దువ్వూరి విజేతగా నిలవగా, రన్నర్‌గా శెర్లి కల్వకోట నిలిచారు.



న్యూజెర్సిలో జరిగిన థీమ్‌తానా పోటీల్లో పాల్గొన్న చిన్నారులు, యువతులు






వివిధ చోట్ల థీమ్ తానా కార్యక్రమంలో యువతులు ప్రదర్శించిన పౌరాణిక నృత్యరూపకాల్లో ఓ దృశ్యం



హ్యూస్టన్‌లో జరిగిన థీమ్ తానా వేడుకల్లో పాల్గొన్న విజేతలతో శారద ఆకునూరి ఇతరులు




డిట్రాయిట్‌లో జరిగిన థీమ్ తానా పోటీల్లో మిస్ టీన్, మిసెస్ తానాగా ఎంపికైన విజేతలు

# ఆటల పోటీలు




త్రోబాల్ ఆటల పోటీల్లో పాల్గొన్న టీమ్‌లు





క్యారమ్స్, చెస్ పోటీల్లో ఓ దృశ్యం



టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఆడుతున్న మహిళలు



క్రికెట్ టీమ్‌లతో గంగాధర్ నాదేళ్ల

తానా కాన్ఫరెన్స్‌ను పురస్కరించుకుని వివిధ రకాల ఆటల పోటీలను ఏర్పాటు చేశారు. క్యారమ్ డబుల్స్ టోర్నమెంట్, చెస్ టోర్నమెంట్, బ్యాడ్మింటన్ డబుల్స్ టోర్నమెంట్, టేబుల్ టెన్నిస్ డబుల్స్ టోర్నమెంట్, ఉమెన్స్ త్రోబాల్ నేషనల్ ఛాంపియన్ షిప్, టెన్నిస్ డబుల్స్ టోర్నమెంట్, తానా ప్రీమియర్ లీగ్ క్రికెట్ చాంపియన్‌షిప్, వాలీబాల్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలను నిర్వహించారు.

# దృశ్యమాలిక



హైదరాబాద్‌లో ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో
మోహన్, సతీష్, జయరాంకోమటి, నరేన్ కొడాలి



తెలంగాణ ముఖ్యమంత్రి కెసీఆర్‌తో మోహన్, సతీష్
వేమన, మధుతాతా, అంజయ్యచౌదరి



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా వచ్చినప్పుడు
ఆయనను కలుసుకున్న మోహన్ నన్నపనేని



భారతీయ విద్యార్థుల సమస్యలపై అప్పటి కేంద్ర విదేశాంగ మంత్రి
కృష్ణను కలిసిన మోహన్, వాసుదేవరెడ్డి.జయనారాయణ



అమెరికా కాంగ్రెస్ సభ్యురాలు తులసీ గబ్బర్డ్‌తో మోహన్,
ప్రసాద్ తోటకూర, మురళీ వెన్నం తదితరులు



నాటా కాన్ఫరెన్స్‌లో ముఖ్య అతిధులతో మోహన్, సతీష్
వేమన, జయరాం కోమటి, లావు అంజయ్య చౌదరి



2 అక్టోబర్ 2014 గాంధీ జయంతి రోజున డాలస్‌లోని
మహాత్మగాంధీ మెమోరియల్ వద్ద నివాళులర్పిస్తున్న తానా బృందం

# దృశ్యమాలిక



తానా తరపున ఉగాది పురస్కారాన్ని అందుకున్న మోహన్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన ఉగాది పురస్కార ప్రశంసాపత్రం



నర్సాపురంలో మంత్రి పల్లె రఘునాథరెడ్డిని సన్మానించిన తానా



తానా తొలి అధ్యక్షుడు సుబ్బారావు కాకర్లతో మోహన్,
జయరాం కోమటి, సతీష్, ప్రసాద్ గారపాటి



ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాతో మోహన్
నన్నపనేని, జయరాం కోమటి, వాసుదేవరెడ్డి చిన్న



తానా మాజీ అధ్యక్షులు నాదెళ్ళ గంగాధర్,, మల్లిఖార్జున్
చలసాని, జయరాం కోమటితో మోహన్, సతీష్



డిట్రాయిట్‌లో జరిగిన పిక్నిక్‌లో పాల్గొన్న మోహన్
నన్నపనేని తదితరులు

# దృశ్యమాలిక




అస్టిన్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న తానా నాయకులు మోహన్ నన్నపనేని, ప్రసాద్ తోటకూర, మురళీ వెన్నం, జే తాళ్ళూరి, మధు తాతా, అంజయ్య చౌదరి లావు, రవి పొట్లూరి, శారద ఆకునూరి తదితరులు




న్యూజెర్సిలో జరిగిన తానా బ్యాక్ ప్యాక్ కార్యక్రమంలో పాల్గొన్న మోహన్, సతీష్ వేమన, నరేన్ కొడాలి, రవి పొట్లూరి రావు యలమంచిలి తదితరులు

# దృశ్యమాలిక



డిట్రాయిట్‌లో జరిగిన డిటిఎ కార్యనిర్వాహక వర్గం నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న టీమ్‌తో మోహన్, నాదెళ్ళ గంగాధర్



డిట్రాయిట్‌లో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొన్న తానా నాయకులు మోహన్, గంగాధర్ నాదెళ్ళ, జయరామ్ కోమటి, అంజయ్య చౌదరి లావు, సుబ్బారావు కొల్లా,, జే తాళ్ళూరి, అశోక్ బాబు కొల్లా తదితరులు



జిడబ్ల్యుటిసిఎస్ 40వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న తానా నాయకులు మోహన్ నన్నపనేని, జంపాల చౌదరి, యడ్ల హేమప్రసాద్, సతీష్ వేమన, గంగాధర్ నాదెళ్ళ, ప్రసాద్ గారపాటి, రావు యలమంచిలి, జగదీష్ ప్రభల, అశోక్ బాబు, వాసుదేవరెడ్డి చిన్నా తదితరులు

# దృశ్యమాలిక




నెల్లూరులో జరిగిన చైతన్యస్రవంతి వేడుకల్లో మాట్లాడుతున్న తానా నాయకుడు జయరాం కోమటి, వేదికపై నెల్లూరు ప్రజాప్రతినిధులతో తానా నాయకులు మోహన్, జంపాల చౌదరి తదితరులు





నర్సాపురంలో గోదావరి ఒడ్డున బాపు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, మాణిక్యాలరావు మండలి బుద్ధ ప్రసాద్ తదితరులతో తానా నాయకులు మోహన్, సతీష్ వేమన, ప్రసాద్ గారపాటి తదితరులు



నర్సాపురంలో బాపు విగ్రహావిష్కరణలో పాల్గొన్న సినీనటుడు కృష్ణంరాజు, మంత్రులు మాణిక్యాలరావు, పల్లెరఘునాథరెడ్డి, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, గరికపాటి మోహన్‌రావులతో మోహన్, సతీష్ తదితరులు

# దృశ్యమాలిక



తెలంగాణ ముఖ్యమంత్రి కెసీఆర్‌ను హైదరాబాద్‌లో కలిసిన తానా నాయకులు మోహన్, సతీష్ వేమన, జంపాల చౌదరి, అంజయ్య చౌదరి లావు, నరేన్ కొడాలి, ప్రసాద్ తోటకూర, చలపతిరావు, ప్రసాద్ గారపాటి, రజని ఆకురాతి, రావు యలమంచిలి తదితరులు



జాక్సన్‌విల్లే, ఫ్లోరిడాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్ జరుగుల, సురేష్ మిట్టపల్లి, అంజయ్య చౌదరి



ఖమ్మంలో జరిగిన తానా యువజనోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తున్న యువతులు



నెబ్రాస్కా ఒమాహాలో జరిగిన తానా ఫండ్ రైజింగ్ కార్యక్రమంలో పాల్గొన్న గాయనీగాయకులు హేమచంద్ర, శ్రావణ భార్గవి, తానా అధ్యక్షుడు మోహన్ తదితరులు

20th TANA Conference

2nd - 4th July, 2015

COBO Center, Detroit, MI

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Co-Host: Detroit Telugu Association (DTA)

20వ తానా మహాసభలు

జూలై 2వ-4వ 2015

కోబో సెంటర్, డెట్రాయిట్, మిచిగాన్, యు.ఎస్.ఎ



తానా 20వ మహాసభల కమిటీలతో మోహన్ నన్నపనేని, నాదేళ్ల గంగాధర్, జయరామ్ కోమటి, బండ్ల హనుమయ్య, జంపాల చౌదరి, సతీశ్ వేమన, నరేన్ కొడాలి, మధు తాతా, రావు యలమంచిలి, జోగేశ్వరరావు పెద్దిబోయిన, శ్రీనివాస్ గౌరినేని, నిరంజన్ శృంగవరం, శ్రీనివాస్ గోనుగుంట్ల తదితరులు

